మౌలానా రూమీ మస్నవీ

మొదటి దఫ్తరము

అనువాదము

శ్రీ సదాశివ, ఎం. ఎ.



ప్రచురణ:

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనము : హైదరాబాదు—4

Blank Page

GVP01M198 i

మౌలానా రూమీ మస్నవీ

మొదటి దఫ్తరము

H;-8.5
W;-5.5

అనువాదము
శ్రీ సదాశివ, ఎం. ఎ.



ప్రచురణ:
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవనము : హైదరాబాదు—4

ప్రథమ ముద్రణము
ప్రతులు 1000

ముద్రణ :
టి ఎస్ ఆర్ ప్రెస్, హిల్‌ఫోర్టురోడ్డు, హైదరాబాదు-4

వెల: రు. 1-00

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు తరువాత స్థానము ఉర్దూకు లభించుచున్నది. రాజధానీ నగరమైన హైద్రాబాదులోను, కొన్ని జిల్లాలలోను ఉర్దూ మాట్లాడు ప్రజలు చాలమంది, అన్ని మతాలకు చెందినవారు ఉన్నారు. కావుననే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఉర్దూను మన రాష్ట్రములో ఒక ముఖ్యభాషగా పరిగణించి నది. అందువలన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి కార్యక్రమాలలో ఉర్దూ భాషకు సముచిత స్థానము యీయనైనది. ఇప్పటివరకు అకాడమి పక్షాన పన్నెండు ఉర్దూ గ్రంథాలు ప్రకటితమైనవి; ఇందులో తెలుగు కథానికల ఉర్దూ అనువాదమును ప్రత్యేకముగా వేర్కొనవలసి యున్నది.

సంస్కృతానికి తెలుగుకు ఉన్న సంబంధము వంటిదే ఉర్దూ ఫార్సీ భాషల పరస్పర సంబంధము. ఉర్దూలో పాండిత్య సంపాదన కొరకు ఫార్సీ భాషా పరిచయము మిక్కిలి అవసరమైనది. మౌలానా రూమీ ఫార్సీ భాషలో ఉత్తమ శ్రేణికి చెందిన రచయిత. ఆయన సూఫీ తత్వ ప్రతిపాదకములైన ముప్పదివేల మస్నవీలను (ద్విపదలను) పదమూడవ శతాబ్దమున రచించినారు. ఈయన మస్నవీలను ఖురానుతో సమానముగా ఫార్సీ సాహిత్య వేత్తలు పరి గణించినారు. ప్రపంచములోని అనేక భాషలలో యీ మస్నవీలు పరివర్తనము పొందినవి. ఇప్పటివరకు తెలుగులో యీ మస్నవీల అనువాదములేని లోటును దీర్చుటకై శ్రీ సదాశివ గారు చేసిన ప్రయత్నమే యీ గ్రంథము.

ఉర్దూ ఫార్సీ భాషలలో పాండిత్యము కలిగి తెలుగులో రచనలు చేయ గలిగిన వారి సంఖ్య క్రమక్రమముగా తగ్గుచున్నది. నిజానికి యీ తరములో యీ శ్రేణికి చెందిన రచయితలు చాల కొద్ది మంది. యువకులైన శ్రీ సదాశివ గారు వీరిలో ప్రముఖులు. ఇంతకు ముందు శ్రీ సదాశివ గారు తెనిగించిన అష్టద్ రుబాయీలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పక్షాన ప్రకటించ నైనది. ప్రస్తుతము వారు ఆంధ్రీకరించిన మౌలానా రూమీ మస్నవీలను గూడ అకాడమి పక్షాన ప్రకటించ గలుగు చున్నందుకు సంతోషించు చున్నాము. సాహిత్య అకాడమి ఉర్దూ సలహా సంఘము యీ గ్రంథమును ఆమోదించి

దీని అనువాద సాధ్యతను శ్రీ సదాశివ గారికి అప్పగించినది. సదాశివ గారి రచన స్వర్గీయ వేలూరి శివరామశాస్త్రి గారి వంటి పండితుల మెప్పును పొందినది. సకాలములో యీ అనువాదము సిద్ధముచేసి యిచ్చిన శ్రీ సదాశివ గారికి అకాడమి పక్షాన కృతజ్ఞతలు.

హైదరాబాదు.
1, అక్టోబర్, 1967.

దేవులపల్లి రామానుజరావు,
కార్యదర్శి.

ఈ మస్నవీని గురించి

మస్నవీ - యె- మౌర్వీ - యీ - మాన్వీ

హస్త్ ఖురాఁ దర్ జబాన్-ఎ-పహల్వీ

"మౌలానా రూమీ బ్రాసిన మస్నవీ పహెల్వీ (ఫారసీ) భాషలోని ఖురాను."

ఈ ఆధ్యాత్మము సాహిత్య లోకమున సుప్రసిద్ధము. అరబీఖురాను ముసల్మానులకు వేదము. అది ప్రభు సమ్మతము. ఫారసీ ఖురాను పురాణము. ఇది మిత్రసమ్మతము.

సూఫీ తత్వము అద్వైత, విశిష్టాద్వైత, ద్వైతముల కూడలి. దీనిని గురించి నా అప్తుడ్రుబాయీల అనువాదములో విపులముగా చర్చించియున్నాను. ఈ మస్నవీ సూఫీ మధురాద్వైత ప్రతిపాదకమగు మహాకావ్యము.

సూఫీ యోగుల రచనలలో ద్వైతమును నిరాకరించి కేవలాద్వైతమును ప్రతిపాదించిన సందర్భములు కొన్ని కలవు. అవి ముసల్మానులకు కొంత అలజడిని కలిగించును. మహనీయులైన యోగులు "ఆలమె - జజ్బ్" (పారవశ్యము)లో అట్లు మాటలాడిరేని వారు క్షంతవ్యులు - అనధికారులకు ఆ మాటలు అనదగినవికావు. వినదగినవికావు.

మౌలానా ఫరీదుద్దీన్ అత్తార్ తన 'ఖసీదా'లో ఇట్టి పారవశ్యమును పలు తడవలు ప్రదర్శించినాడు. "అంతయును నేనే" అని యతడనును. అట్లనుట "షరియతు"కు సమ్మతము కాదు.

అనధికారులట్లనుట ఏ మతమునను సమ్మతము కాదు. అధికారులనిన ఆక్షేపించరాదు.

అత్తార్ అనధికారి కాడు.

ఔషధములమ్మువారిని, అత్తరు మున్నగు సుగంధద్రవ్యముల నమ్మువారిని అత్తారు అందురు.

మౌలానా ఫరీదుద్దీన్ ఔషధ విక్రేత- కనుక అతనిని అత్తారందురు. అతని వర్తకము ముమ్మరముగా సాగుచుండెడిది. ఎవరితో మాటలాడుటకేని తీరిక కలుగునదికాదు.

ఒకనాడు అతని ఔషధశాలకు (మజ్‌జూబ్) ఉన్మత్తుడగు ఫకీరొకడు వచ్చెను. రెండు మూడు తడవులు పిలిచినను పలుకుటకు తీరికలేని అత్తారు అతని వైపే చూడలేదు.

లౌకిక వ్యవహారములలో ఇంతటి నిమగ్నతయా !

ఫకీరు మందహాసముచేసి, మందలించు ధోరణిలో, "నాయనా ! ఈ లావాదేవీలలో ఇంత మునిగియున్నావు. నా పిలుపు వినిపించుకొను స్థితిలో లేవు. రేపు "వాడు" పిలిచినప్పుడేమి చేయగలవు ?" అనెను.

అత్తారు కుపితుడయ్యెను. "నీకేపిలుపువచ్చిన నేమిచేయగలవు ?" అని ప్రశ్నించెను.

"నాకిట నేమున్నది? నేనెప్పుడును సిద్ధమే. ఇదిగో !" అని అటనేలపై నొరిగి ప్రాణములు వదిలెను.

అత్తారు తొలుత ఆశ్చర్యచకితుడయ్యెను. ఆ పెనుక అంతర్ముఖుడయ్యెను.

మలినవస్త్రమును వదిలినట్లు ప్రపంచమును వదిలివెళ్లువారు ఎంతధన్యులు!

తన సమస్తమును దానముచేసి అత్తారు బైరాగివలె బయట బడెను. ఉన్మత్తునివలె నెన్నియోచోట్ల దిరిగెను. ఆ స్థితిలో అతడు అద్వైత ప్రతిపాదకములగు అనేక రచనలు చేసెను.

ఆ అత్తారే మౌలానా రూమీకి బాల్యములో అక్షరాభ్యాసము చేయించి ఆశీర్వదించెను.

పరుసవేది తాకిన యినుము పసిదీగాక యినుముగునా !

మౌలానా పూర్తిపేరు జలాలుద్దీన్. అతడు 'బల్ఖ్' నివాసి. అతని తండ్రి ఆనాటి ప్రఖ్యాత వేదాంతాచార్యుడు. మౌలానా తండ్రికిని పాదుషాయగు సుల్తాన్ మొహమ్మదు ఖ్వారజ్మెషాహకును ఏదో సందర్భమున వైరమేర్పడెను. అందువలన అతడు కుటుంబముతో బల్ఖును వీడి, కొంతకాలము సిరియాలో నివసించి, తరువాత ఆసియా మైనరులోని కోన్యానగరమున స్థిరపడెను. దాని కానాటిపేరు రూమ్. రూమ్ నివాసి కనుకనే మౌలానాకు మౌలానాయె రూమ్. మౌలానారూమీ అనుపేర్లు కలిగెను.

మౌలానా 30 వ సెప్టెంబరు, 1207 వ సంవత్సరమున జన్మించెను. తండ్రికడ సమస్త విద్యలను. శాస్త్రములను అభ్యసించెను. క్రీ. శ. 1231 వ సంవత్సరమున అతని తండ్రి మరణించెను. అతని స్థానమున మౌలానా ఆచార్యుడై అనేకులకు విద్యాదానము చేసెను. అతని విద్వత్త, అతని కవిత, అతని శాస్త్రపరిచితి, అతనికి ప్రపంచఖ్యాతి సార్జించిపెట్టెను. ఆనాటి పాదుషా లందరును అతనిని సత్కరించిరి.

క్రీ. శ. 1244 లో అతనికి ఆనాటి సూఫీయోగి యగు షమ్సుద్దీన్ మొహమ్మదుతో పరిచయము కలిగెను. షమ్సుద్దీన్ తబ్రీజ్ నివాసి, కనుక అతనిని షమ్స్ తబ్రీజీ అందురు.

వారి పరిచయవృత్తాంతము వినదగినది.

మౌలానా ఒకనాడు ఒంటెమీద ఆసీనుడై పెంటనడచు శిష్యులతో శాస్త్ర చర్చ చేయుచు నెటకో వెళ్లుచుండెను. ఒకచోట షమ్స్ తబ్రీజు ఎదురై "ఏమిటి చర్చించుచున్నారు?" అని ప్రశ్నించెను.

"శాస్త్రవిషయములు, సాహిత్యవిషయములును." అని మౌలానా బదులు చెప్పెను.

"నీవెవరో ఎప్పుడైన చర్చించుకొనినావా ?" అని అడిగి, అతడు తన శాను వెళ్లెను.

ఇంకొక తూరి,

రూమీ తన శిష్యులను, అభిమానులను చుట్టు చేర్చుకొని, గ్రంథములు ముందు పేర్చుకొని సాహిత్యచర్చయో, శాస్త్రచర్చయో చేయుచుండెను, షమ్షు తబ్రీజ్ ఎచటినుండియో వచ్చి, "అవన్ని యేమిటి?" అని ప్రశ్నించెను.

"అవి శాస్త్రములు; సాహిత్యగ్రంథములు - నీకు తెలియవు." అని మౌలానా విసుగుదలతో జవాబు చెప్పెను.

"అట్టి చెందుకు మరి!" అనుచు షమ్షు వాని నన్నిటిని నీటిలో బడవైచెను. అమూల్యములగు తన గ్రంథములన్నియు అట్లు నష్టపడుట చూచి సహింపలేక మౌలానా ఆ యోగిని మందలించెను. షమ్షుద్దీన్ దరహాసముచేయుచు ఆ గ్రంథములన్నియు వెలికిదీసెను. ఒక కమ్మయును తడిసిపోలేదట!

అటగల వారందరు ఆశ్చర్యమగ్నులైరి. మౌలానా ఆలోచనామగ్నుడయ్యెను.

"నాయనా! ఇవన్నియు నశ్వరములు. దీనిపై నింతటి వ్యామోహమేల? ఇంతగా చదివినవాడవు. అనశ్వరమగు పదార్థమును అన్వేషింపుము. నీ వలన లోకమునకు మేలగును". అని యోగి బోధించెను.

మౌలానా అతని పదముల నాశ్రయించెను. అతడు తత్త్వము నుపదేశించెను.

గురువు లభించిన తరువాత మౌలానా ప్రపంచమును వదిలిపెట్టెను.

చదివిన సర్వశాస్త్రముల సార మసారము, విద్యలెల్ల భ్రాం.
తిదములు, లౌకికంబగు ప్రతిష్ఠ యహంతకుకారణంబు, సం
పదలును బంధుజాలమును బంధనముల్: గురుపాదపద్మముల్
వదలని వారె ముక్తు లవవారిక సంసృతిరాపు లెన్నగన్.

అని గుర్తించెను.

మౌలానా రెండవ కొడుకు మూర్ఖుడు. తన తండ్రి, రాజాధిరాజుల మన్ననలందువాడు, పనికిమాలిన ఒక ఫకీరు వలలో పడి చెడిపోయెనని బాధపడి ఆ యోగిని కపటమున జంపించెనట.[1]

---

1 ఈ వృత్తాంతము వేరు వేరు గ్రంథములలో వేరు వేరుగా నున్నది.

హిస్సాముద్దీన్ సూఫీవేదాంత పారంగతుడు. అతనిని జియావుల్-హఖ్ (ఈశ్వర ప్రకాశము) అని పిలుతురు. అతడు షమ్స్ తబ్రీజ్ శిష్యుడు. అతని ప్రోత్సాహము వలననే మౌలానా మస్నవీ రచనకు ఉపక్రమించెను. మస్నవీ శ్రోత హిస్సాముద్దీన్ జియా-వుల్-హఖ్-

మస్నవీ కాక మౌలానా వ్రాసిన ఇంకొక కావ్యము కలదు. గురుప్రశంసా పూర్వక కావ్యమని దానిపేరు. 'దీవానె-షమ్స్ తబ్రీజ్' కావ్యగుణముల ననుసరించి చూచిన అది మస్నవీ కంటె శ్రేష్ఠమైనది.

ఈ రెండును కాక అతని గజలుల సంకలన మొకటి కలదు.

మౌలానా 17వ డిసంబరు, 1273వ సంవత్సరమున మరణించెను.

మస్నవీ:

మస్నవీ అన ద్విపద. మౌలానా మస్నవీలో ముప్పదివేల ద్విపదలు కలవు. అవన్నియు ఆరు దఫ్తరములలో వింగడింపబడినవి.

బిష్నో అజ్ నై చూ హికాయత్ మీకునద్
దజ్ జుదాయా హా షికాయత్ మీకునద్

"వేణువేదో తెల్పుచున్నది వినుము - తన విరహవ్యథను వెల్లడించుచున్నట్లున్నది."

శ్రోతయగు హిస్సాముద్దీన్‌ను సంబోధించుచు, మౌలానా, ఫైద్విపదతో కావ్యమును ప్రారంభించెను.

వేణువు వెదురుపొదనుండి విడివడినది. వెదురు పొదపట్ల దానికి గల పరిణయమువలన అత్యంతము వ్యథపడుటచే దాని గుండె చిల్లులు పడినది. అప్పుడది తన విరహ వ్యథను వ్యక్తము చేయగలిగినది.

జీవుడు పరమాత్మనుండి విడివడినాడు- ఆ పరమాత్మను గుర్తించుటకు, అందులో కలిసిపోవుటకు, అదియే తానగుటకు, అంతటి ఆవేదన, అంతటి జిజ్ఞాస అవసరము-

ఇట్టి కొన్ని మాటల తరువాత కథా ప్రారంభము - మొదటికథ పాదుషా పరిణయము.

ఒక పాదుషా ఒక బానిస పడతినిచూచి మోహించెను. ఆమెను అంతఃపురమున చేర్చెను. ఆమె ఏదో రోగము ననుభవించుచుండెను. ఎందరో వైద్యులు చికిత్స చేసిరి. గుణము కనిపించలేదు. కడకు ఈశ్వరుని పంపున ఒక వైద్యుడు వచ్చెను. అతడామె ఎవరినో ప్రేమించి యున్నదని గ్రహించెను. సమర్ఖందు నివాసి యగు నొక స్వర్ణకారయువకునియం దామె మనస్సు తగిలి యున్నదని తెలిసికొనెను. పాదుషాకు చెప్పిన వానిని పిలిపించెను— వానిని చంపించెను.

ఇది భాగవతములోని పురంజనోపాఖ్యానమును బోలిన కథ. పాదుషా సాధకుడు. వైద్యుడు గురువు. బానిసపిల్ల మానవ ప్రకృతి. స్వర్ణకార యువకుడు విషయ వాంఛలు —

కథ ఇంతటితో ముగిసినది. ఇట్లు చంపించుట సమంజసమా? అన్న ప్రశ్న-సమాధానముగా కథలోకథ- ఈ కథలలో పంచతంత్ర హితోపదేశముల కథలు— కొన్ని ఖురాను కథలు, మరికొన్ని యోగులకు, పరిపక్వులకు సంబంధించిన కథలు గలవు.

ఇది జ్ఞానవాశిష్ఠమును బోలినది. అయితే, జ్ఞానవాశిష్ఠములోని కథాకథన శిల్పమించులేదు. ఇందు పురుషోక్తి నిశేషము. సందర్భమును పాటించని వేదాంతోపన్యాసములు విసుగు పుట్టించును. కావ్యశిల్పమునే ఆదరించువారికిది రుచించక పోవచ్చును కాని విషయమును గౌరవించువారికిది ఆప్తమిత్రము.

'షమ్స్' అన సూర్యుడు. ఎక్కడ సూర్యుని ప్రస్తుతివచ్చినను మౌలానా గురుప్రశంస కుపక్రమించును. ఔచితిని అతడు పాటించడు. నడుమ నడుమ హకీమ్ సినాయీ వంటి మహాయోగుల వాక్యములను చేర్చి వానిని వివరించును. ఖురానులోని ఆయతులను, హదీసులను సూచించును.

అనువాదము :

దీనికి ప్రపంచ భాషలెన్నిటిలోనో అనువాదములున్నవి. R. A. Nicholson గారి ఆంగ్లానువాదము సుప్రసిద్ధము. విద్యా వాచస్పతి

శ్రీ గుండేరావు హర్కారేగారు దీనిని సంస్కృతమునందనువదించినట్లు విన్నాను. ఇక దీని వ్యాఖ్యానములకు లెక్కలేదు.

అనువాదము కష్టము. అందును ఇట్టి గ్రంథమున్ననువదించుట, నావంటి వానికి అసాధ్యము. ఖురాను తెలిసియుండవలెను. సూఫీ వేదాంతముతో పరిచయము ఉండవలెను. ఈ ఇస్లామిక్-సూఫీయిజమును ఔపనిషదమగు తత్త్వముతో సమన్వయపరచుట రావలయును. ఈ అర్హతలు నాకులేవు.

"మరి యీ పనికి పూనుకొనుట యెందులకు?" అను ప్రశ్న ఉదయించవచ్చును.

నా సమాధానమిది.

ఇది ఉత్కృష్టరచన - ఆంధ్రులు దీని నెఱుగవలయును. నా యీ ప్రయత్నము పలన పేరికలిపొంది ఏ మహాకవియైనను దీని అనువాదమునకు పూనుకొనినేని నేను కృతార్థుడను.

Blank Page

1

శ్రీ
మస్నవీ ప్రారంభము

1 వినుము, వేణువే[1]దో వినిపించుచుండె,
విరహమునఁ జేసి విలపించు విధము దోఁచు,
"వెదురు పొదకు దవ్వయినది మొదలు నా వి
లాప మెల్ల వారలను గలంచు చుండు.

2 ఎడఁద చిల్లులు పడునట్లు కేడ్చి యేడ్చి
యెల్లరకు నా విరహ బాధ నెఱుక పఱతు
నాత్మ నిలయంబు వెలువడి నట్టి వాఁడు
కాంక్ష సేయును మఱల నక్కడకె చేర.

3 వివిధ సభల యందును విలపించి యుంటి;
కుజనులను సజ్జనులనునేఁ గూడియుంటి;
నాదరించిరి నన్నెల్ల రయినఁ గాని
యతి నిగూఢము నా తత్త్వ మరయ రెవరు.

---

1 సూఫీ వేదాంత ప్రతి పాదకమగు తన మస్నవీని ప్రారంభించుచు మౌలానా జలాలుద్దీన్ రూమీ, శ్రోతయగు మౌలానా హిస్సాముద్దీన్ జియావుల్‌హఖ్‌ను ఉద్దేశించి వేణు నాదమును గురించి వివరించుచున్నారు. "నై" అను శబ్దమునకు పారసీలో వేణువనియు, కలమనియు, చెఱకనియు నర్థములు. సూఫీ సంప్రదాయమున వేణువు సాధకునకు బ్రతీక. జీవుడు పరమాత్మ నుండి వేరయి మరల అందులోనే లీన మగుటకు ఆరాట పడునట్లు వెదురు పొదనుండి వేరు చేయబడిన వేణువు మరల అచటికే చేరుటకు ఆరాట పడుచున్నది. ఎడద చిల్లులు పడిన తరువాత అది తన ఆరాటమును వ్యక్తము చేయగల్గు చున్నది. అట్లు వ్యక్తమగు దాని ఆరాటమును అనుభవహీనులు గానమనుచున్నారు.

ఇచ్చట మౌలానా తానే వేణువు. ఈ మస్నవీ అతని విరహవేదన.

4 తనులు గలవారు, వీనులు గలుగు వారు
నరయఁగలరు నాలోని రహస్యములను;
తనువు నాత్మయు నొకటిగాఁ దనరియున్న
నాత్మనెఱుఁగుట దుస్తర మగును గాదె!

5 అగ్నిసుము ప్రణయము మది నలరునేని
యదియె లేనట్టి హృదయంబు వ్యర్థ మగును;
ప్రణయ వహ్ని వేణువున నొప్పారు చుండుఁ,
బ్రణయ వేగ మాసవమునఁ బరఁగుచుండు.

6 ఆప్తమగు వేణు వార్తుల కందఱకును
దలఁగుఁ దెరలెల్ల వేణు నాదంబువలన;
వేణు వమృతంబు దానగు; విషమునగును;[2]
అదియె మిత్రము నభిలషి తార్థమగును.

7 రెండు నోళ్ల వేణువునకు నుండునట్లు
కలవు మారందొకటి వానిఁ దలఁచుచుండు,
నింకొకటి యందఱును విన నేడ్చుచుండు;
రెండు నొక్కటే యగుట విజ్ఞుం డెఱుంగు.[3]

8 వేణువే యీ ప్రకృతిలోన వెలయదేని
చిత్తమేరీతి మధురిమఁ జెందనేర్చు?[4]
తత్త్వమెఱిఁగిన వాఁడెప్పు తన్మయుండు
అర్హుఁడే వాని పలుకుల నవధరించు.

---

2 అర్థము గ్రహించుట యర్హత ననుసరించియుండును. వేణునాదము పరమార్థ చింత గలిగించిన నమృతము. విషయలోలత గలిగించిన విషము.

3 యోగులేది చేసిన నుద్దేశ్యమొకటే. వారీలోకమున జేయున దంతయు నాలోకమునకు జెందినదే.

పారసీలో 'నై' అను శబ్దమునకు వేణువనియుఁ జెఱకనియు నర్థములు. తనుక 'నై' లేనిచో రీడి (చర్కెర) ఎట్లు కలుగునని శ్లేషించుటకు నవకాశము కలిగినది. పరమార్థ బోధయు మధురమే.

9 జీవితంబు ప్రమత్తతఁ జెల్లిపోయె :
కాలమంత వేదన తోనె గడచి పోయె ;
పోవునట్టి దానికి బాధ పొందనేల ?
'నీవు'[5] కలవది చాలు నన్నిటిని దిద్ద.

10 అందఱెరుగరు ప్రియుని రహస్యములను,
అన్ని పక్షుల కందునా అల్లి పండ్లు ?
జీవితము వెళ్లబుచ్చుము స్వేచ్ఛమెయిని
వెంటి బంగారు సంకెళ్ళు విద్రుచు కొనుము.

11 నదిని ఘటములో నించు యర్నంబొనర్చ
నంబువులు కొన్నిటి వహించు నాఘటంబు:
నిండదెప్పుడు లుబ్ధుల నేత్ర ఘటము,
తృప్తి గల యాలి చిప్ప ముత్తియము దాల్చు.

12 ప్రేమ పిచ్చిలోఁ బుట్టంబు బ్రిదిలె నెవని
కతఁడు ముక్తుడై లోభాదు లవల నెట్టు,
ప్రణయమా ! నీవు వర్ధిల్ల వలయు నెపుడు ;
వెజ్జువీవ మా రుజలెల్ల వెడలఁ గొట్ట.

13 భౌతికంబగు కాయ మంబరము లెగసె,[6]
పర్వతము జాగృతంబయ్యెఁ[7] బ్రణయముననె;
ప్రణయమే 'తూరు' లో నాత్మ పగిది వెలిగె
'మూస' తత్కాంతి వలననే మూర్ఛ మునిఁగె.

---

5 'నీవు' అనునదిచట శ్రోతయగు హిస్సాముద్దీనును గురించి కావచ్చును. షమ్ష్ తబ్రీజీ ఉపదేశము హిస్సాముద్దీను వలన ప్రపంచమున వెల్లడియగునని భావము,

6 ఏడు ఆకాశముల కవ్వల ఈశ్వర స్థానము. ''షబె-మేరాజ్'' అనురాత్రమున మహమ్మదు ప్రవక్తను ఈశ్వరుడచటికి రప్పించుకొనెనని ఖురాను-అల్లే ఇద్రీసును, ఏడు ప్రభువును రప్పించుకొనెను-ఈ ముప్పురును ఈశ్వర ప్రణయము కలవారు.

7 ఇడమగు పర్వతము ఈశ్వరకాంతిని పొంది జాగృతమయ్యెను. "తూర్'' పర్వతమున గనిపించిన యీకాంతి వలననే మూసాప్రవక్త మూర్ఛితుఁడయ్యెను.

14 వేణు వట్లునే రియతము పెదవులంట
గలన యేని గూఢార్థముల్ పలుకనే ర్తు;
కలపు గూఢార్థములు రాగ గతుల నెన్నో. [8]
విశ్వమే తల్లక్రిందగు పెల్లడింప.

---

8 రాగ గతులన సంగీతము నంచలి సంగతులు-షరీయతు ననుసరించి సంగీతము నిషిద్ధము-అయినను కొందరు సూఫీయోగులు సంగీతము పట్ల ఆసక్తి ప్రకటించిరి. ఇమామ్ గజాలీ అనుపారసీ మహాకవి యోగి, "ఆహ్యాఉల్-ఉలూమ్" అను తన గ్రంథమున సంగీత మహాత్మ్యము నుద్గోషించెను. సంగీత శ్రవణము వలన సాధకుడు అంతర్ముఖుడై బ్రహ్మానందము నుపలభించును-అనందము బ్రహ్మము. కనుక అట్టి ఆనందము నీయగల సంగీతము నిషిద్ధముకాదని గజాలీ సతార్కికముగా వాదించెను. ఐహిక వాంఛల నుత్తేజపరచు సంగీతము నిషిద్ధము-ఈశ్వరాయత్త చిత్తులకేదియు నిషిద్ధముకాదు-ఇతరులకే నిషిద్ధము.

అలీహలాబినుసొ సాధకుడు సంగీత శ్రవణమునకై గురువగు షేఖ్ అబులాసిమ్ గిర్గానీ అనుజ్ఞవేడెను. అందుకతడు, "మూడు దినము లుపవసించి, నాలవనాడు మధుర పదార్థములు భుంజించి కొని సంగీత శ్రవణమునకు ప్రయత్నింపుము. నీ మనస్సు మధుర పదార్థముండుట గాక సంగీతమునందు లగ్నమగునేని నీవు వినవచ్చును" అని చెప్పెను.

అర్హత లేని వారితుల సంగీతాభిరుచి నాక్షేపించుట గూడదు. అట్టివారి గూర్చియే ఖురానులో, "అర్హత లేని వారికి సాధ్యము కానిదేదని చెప్పిన నదియు ప్రాతయబద్ధమే అని నిరసింపుము." అను ఆయతు చేరినది.

ఇమామ్ గజాలీ ఐదురకముల సంగీతమును నిషేధించెను.

(1) తప్పెటల సంగీతము నిషిద్ధము.

(2) వాద్యముల లేని సంగీతము నిషిద్ధము. సితార, వీణ వంటివికాక డప్పు డోలువంటి వాద్యముల లేది సంగీతము నిషిద్ధముకాదు. మహమ్మదు ప్రవక్త యెదుట డప్పులు వాయింపబడినవి.

(3) అశ్లీలము, అసభ్యమునైన సంగీతము నిషిద్ధము. స్త్రీ సౌందర్యము నభివర్ణించు సంగీతము వినవచ్చును. అట్టిపాటలు వినునప్పుడు సూఫీయు ఈశ్వర సౌందర్యమునే సంభావింతురు కనుక దోషముకాదు. స్త్రీ సౌందర్య వర్ణనాత్మక మగు సంగీతము వినునప్పు డెవరి మనస్సు పరస్త్రీలపైపు పరుగెత్తునో వారు సంగీత శ్రవణమునకు అర్హులు కారు.

(4) వినువాడు యువకుడేని, ఈశ్వర చింతలేని వారేని సంగీతము నిషిద్ధము.

(5) ఎల్లప్పుడును వ్యర్థగా పాటలయు పాడుటయు నిషిద్ధము.

మౌలానా రూమీ సంగీత శ్రవణానకి పలవాడిందుట. కనుక ఈ పద్యమున అతడు సంగీతమునే ప్రస్తావించెను. పరోయుపై నభిమానము పలవాడు మౌలానాను అపార్థముచేసికొన కుండుట గాక అనియే వ్యాఖ్యాత విచంతయు వ్రాసిరి.

15 వనము నందు వసంతము పరఁదేని
ఎట్లు బుల్బులి పాట విన్పింపఁ జాలు ?[9]
ప్రియుఁడు నివసించు వప్రము పయికిఁ బ్రాక
నరయఁగా ద్రోటి నిచ్చెన యగుఁ బ్రణయము.

16 నీ హృదయ దర్పణమ్మపై నిలిచెఁ ద్రుప్పు.
కడిగి కొమ్మందుఁ బ్రియుఁడు సాక్షాత్కరించుఁ
ప్రేమ వలన రహస్యముల్ విప్పృతములగు.
వినుము. ప్రేమ వృత్తాంతంబు విశదముగను.

పాదుషా ప్రణయకథ[10]

17 పూర్వకాలము నంచొక భూవరుండు
అనవరతము ప్రజాహిత మరయు వాఁడు
కలఁ డతం డనుచరులతోఁ గలిసి వెడలె
వేట శ్రమకాన నొనరాఁడు విపినమునకు.

18 మృగములకు నుచ్చులొడ్డిన మేదినీశుఁ
డొక్కయెడఁ దానె యుచ్చులోఁ జిక్కికొనియె
సప్పరసల చక్కదనంబు సపహసించు
సుందరాంగి నొకర్తెను జూచినంత.

---

9 ఇట వనమన లోకము-వసంతమన పరతత్త్వాసక్తి. బుల్బులియన జ్ఞాన పరిపూర్ణఁ డగు గురువు.

ద్వైతా ద్వైత భావనం కలయిక యగు నీసూఫీ తత్త్వ మతి సూక్ష్మము. దీనిని నిర్వచించుట అసిధారావ్రతము. కొంచె మటు నిటు మొగ్గిన షరీయతు పరిధులు దాటును. తత్త్వ మెఱుఁగని వారు భ్రష్టులగుట సంభవము-కనుక వివరింప వలసిన చోట మౌలానా, 'విశ్వమే తల్లక్రిందగు పెల్లగింప.' అని దాటి పోవును. ఇట్టి పట్టులు మస్నవీలో అనేకము కలవు.

10 ఈ కథ భాగవతమునందలి పురంజనోపాఖ్యానమును దలపింపఁ జేయునది. ఇందలి పాదుషా సాధకుఁడు. వైద్యుఁడు గురువు-బానిస పిల్ల మానవ ప్రకృతి. స్వర్ణకార యువకుఁడు విషయవాంఛలు

19 ఆమె బానిస; అటువంటి యానతాంగు
లెందఱనో గొని యాబాటనేగు చుండె
బానిసల వర్తకుఁ డొకండు; పాదుషాహ
విలిచి కొనె తన మదిని దొంగిలిన దాని.

20 భూవరుఁడు కొంత కాల మా పొలతిఁ గూడి
సుఖములందేలి నంత నాసుందరాంగి
యేదియో వ్యాధిచేఁ గృశియింపసాగె;
నవనిపతి మది కారాట మధికమయ్యె.

21 ఘటములేకున్న యప్పు డువకము లభించు
నుదక మున్నప్పుడు ఘటంబె యుండ దట్ట!
ప్రణయభాప మెడందలోఁ బ్రబలుచుండఁ
బ్రణయినిపై మూర్ఖమగుచుండె, పాదుషాకు.

22 వైద్యవరులను బిలిపించి పాదుషాహ
పలికె నిట్లు, "మా యిరుప్రపు ప్రాణములను
నిలుప, గుబారి బర్బింతు నిశ్చయముగ
సగజీతంబుగ మదీ యనర్ఘధనంబు."

23 "మేమెటింగిన పెద్ద విద్యామహిమను
కొలఁది నాళ్ళలో స్వాస్థ్యంబు గుదుటఁగలదు
పగపు పలదీరి చేసిన బారీతనమున
ధైర్యమొచ్చిరి వైద్యులందఱును గలసి.

24 ఈశ్వరేచ్ఛయనుట యెట్లనెఁబల్లికిఁ,"
నేను పోషింతునను గర్వమెట్లు పొసఁగు?

---

11. ఏ బానికైనను 'ఈశ్వరేచ్ఛ' (ఇష్ట అల్లాహ్) అనవచ్చుగాని, "నేను చేయఁగలను." అనఁగూడదు. అది అహంకారము. యోగులు గోటితో నణచున్నను బాధలేదు కాని అపేక్షాపాయముగు ధర్మశీలాదులు మాత్రము అనవలయును. వారే అనకుండిరేని లోపలయిను అనిరి. 'ఇన్‌షాఅల్లా' ప్రవచన సహయమైన మహమ్మదు నొక పిశాచము పీడించెను. 'సహాధానము లేవు చెప్పెదనని' మహమ్మదనెను. మరునాటి నుండి వహీ(భగవదాదేశము) మిగుల కొంత కాలమువఱకు ఆగిపోయెను. మైగంబరంతటి వాడే ఈశ్వరేచ్ఛ అనకుండిన అల్లయినప్పుడు ఇతరుల మాట చెప్పవలయునా? ఇది మౌలానా ఉపదేశము.

వారు చేయుప్రయత్నంబు వ్యర్థమయ్యెఁ
బెరిగె వ్యాధి వైద్యంబు గావించుకొలఁది.

25 ఆ భిషగ్వరుల ప్రయత్నమటుల బూదిఁ
బోసినట్టి పన్నీరయి పోవుటఁగని
పాదుషాహ యున్మత్తుని పగిది, పరుగు
పరుగున మసీదుఁజేరి మోకరిలఁబడియె.

26 కొంతవడి యేడ్చి మొరపెట్టుకొనియె నిట్లు,
"సర్వలోకంబులకు రక్ష సల్పు వాఁడ!
ఎఱుఁగవే నా హృదయబాధనెల్ల నీవు,
అయినఁ బ్రార్థింతు నీ యాజ్ఞ యదియెగాన.[12]

27 మరలఁ దప్పొనరించిన మానవుఁడను.[13]
నీవుగాక యింకెవరు మన్నింపఁగలరు?"
మనుజవిభుని యార్తారావమునకు నవుడె
కడలులేని దయాంబుధి కలఁతవడియె.

28 ఏడ్చియేడ్చి నిద్రించె భూమీశుఁడపుడు
దీప్తిమంతమౌ వదనంబు తేజరిలఁగ
భవ్యమూర్తి యొకండు స్వప్నమునఁదోఁచి
"భయపడకు, వెజ్జొకఁడు జేపు వచ్చు"ననియె.

29 నిదురమేల్కని, వెతలెల్ల నెట్టివైచి,
పరమ సంతోషమునలేచి, పాదుషాహ

---

12. 'ప్రార్థించుఁడు. మీ కోరికలు తీర్చువాడను నేను.' అని ఖురానులో ఈశ్వర వాణి.

13. స్వర్గధామమున, ఈశ్వరసన్నిధానమున నుండు 'ఆదమ్' నైతాను ప్రేరణచేఁ దొలి తప్పు చేసెను. మరల ప్రపంచములో చేయునది మలితప్పు.
ఈశ్వరుని విడిచి తొలుత వైద్యుల నాశ్రయించుట పాదుషాహ చేసిన తొలితప్పు. కోరికను వెల్లడించి ప్రార్థించుట మలితప్పు. కోరికలో ప్రార్థించుట సామాన్య భక్తులకు దగును కాని అంతయు నీశ్వరేచ్ఛయని సంకృప్తులై యుండదగు సూఫీలకు తగదు.

బాలభానుని కిరణముల్ ప్రాకులాడఁ
జూడఁదొడగె జాలకములఁ జూపునిలిపి .

30 స్వప్నమునఁ దెల్పఁబడిన భిషగ్వరుండు
దౌలఁగనిపించె మబ్బులోఁ దరణివోలె,
నుండియును లేర యుండెడు నూహవోలె,
మదికిఁదోఁచెఁ బాడ్యమి చందమామవోలె.

81 నశ్వరమ్ము లూహలు, భావనలు తలంప;
నైన నూహింత్రు, భావింతు రవని జనులు.
పోరునకుఁ బొందునకు నవే కారణములు;
పేరునకు, దూరునకు నవే కారణములు.

32 పరము నెఱిఁగిన జ్ఞానుల భావములకు
నితర జనుల భావములకు నేమిపొత్తు ?
తనకడకు వచ్చు నతిథి వదనముజూచి
రాత్రమునఁజూచి నతఁడని రాజుదలఁచె.

33 భాగవతు లీశ్వరప్రభా భాసమాను
లాయతిథి దూరమున నుండ నవనిపతికిఁ
గనులు వెలిగెను: నమ్ముఖమ్మునకురాగఁ
దనువు నా పాదమస్తకమ్మును వెలింగె.

34 సాదరంబున నెదురేగి, స్వాగతంబు
పలికి సేవించె భక్తితో పాదుషాహ,
రెండు వాహిను ల్గలిసినరీతి వార
లాత్మయొండు, దేహాలు రెండనఁబరఁగిరి.

35 ఒక్కఁడు పిపాసు వొకఁడమలోదరంబు;
ఆసవాసక్తుఁడొకడు, మద్యంబొకండు:
ఇరువు రొకచోటఁజేరిన నీప్సితార్థ
సిద్ధియగునని వేరుగాఁ జెప్పఁబనియె :

36 ఆభిషగ్వరుఁ డందఱి నవల కనిపి,
పాదుషా నింటిబయటికిఁ బంపివైచి,
ఆమెనాడి పరీక్షించు చాప్తుఁడట్లు
పృచ్ఛచేసె నిదం పూర్వవృత్తమెల్ల.

37 పాదమున ముల్లుగ్రుచ్చిన బాధవొడము,
దాని వెదకితీయుటయు దుస్తరమె యగును;
కాలిముల్లు గుర్తించుటే కష్టమయిన
నెడఁదనాటి యున్నట్టి ముల్లెట్లు దొఱకు ?

38 అందఱకు ముల్లుదీయుట యలవియగునె ?
బాధతీరునె మఱికొంత బాధలేక ?
నిపుణమతి శ్రద్ధతో దృష్టినిలిపి చూచి
ముల్లుదీయును వేఱొకముల్లు గ్రుచ్చి.

39 ఱోకడిగెఁ, బేరడిగె, వాడవారి నడిగెఁ
గన్నవిన్న నగరముల గాధలడిగె,
నచ్చటచటి విశేషముల్ ముచ్చటించె
నామె ముఖలక్షణంబుల నరసి యరసి,

40 కడకు మాటలలో సమర్థందు పేరు
నుచ్చరింప నాపడఁతి నిట్టూర్పువుచ్చి
యేడ్వఁదొడఁగె; ముఖము కళాహీనమయ్యె;
నచటఁగల యాప్తులంగూర్చి యడిగెవెఱ్ఱి.

41 ఆప్తుని విధానఁ దన హృదయ వ్యథలను
వినఁదలఁచి పృచ్ఛచేయు నా వెఱ్ఱితోడ
డాపచికము లేకుండ నా తలిరుఁబోడి
వెల్లడించెఁ బ్రణయగాధ విశదముగను.

42 సమరుఖందులో నిపసించు స్వర్ణకారుఁ
డా పడఁతిఁగొని, కొన్ననాళ్లనుపమాన

సుఖములందేల్చు; నిప్పుడా సుదతి మిన్న
యతనిఁదలఁచుచు విరహజ్వరార్తిఁ గంటె.

43 "ఆధియును, వ్యాధియును దూరమగునులెమ్ము;
చింతదక్కి మోదమ్మునఁ జెలఁగు"మనుచు
నా పడంతి నా శ్వాసించి యవని పతికిఁ
దెలియఁజేసెను వైద్యుఁడు కలవిధంబు.

44 "సమరుఖందు నివాసి యౌ స్వర్ణకారు
నేదియే నాశచూపి రప్పింపవలయు;
కామినీ కాంచనంబు లాకర్షకములు,
వానికొఱ కేదయినఁజేయు మానవుండు.

45 విజ్ఞుడే ధనలోభంబు విడువలేఁడు;
అజ్ఞుఁడగు వానిమాట వేరడుగనేల?
ఆత్మగృహమును, నగరంబు, నా ప్తజనుల
విడిచి పరుగిడు ధనమున్న యెడకు నరుఁడు.

46 ధనమునసై వివేకము ప్రపృష్ఠమగుఁగాని
యందఱికి నిది వ ర్తింప దరసిచూడ
ధనమె సామాన్యజనుల బుద్ధిని హరించు,
ధనము నెఱుచూపి కృతకృత్యతను పడయుఁడు."

47 వైద్యుఁడట్లు బోధింప నా పాదుషాహ
బహుమతుల తోడఁ బుత్తెంచె భటులనటకు,
స్వర్ణకారుఁడు వారి ప్రశంసకలరి
పాదుషా దర్శనమునకు బయలు వెడలె.

48 ధనము నాసించి, కీర్తి సాధనకుఁ గడఁగి.
బయలు వెడలిన వెంగలి బాటసారి!
నీకు నీవయి మృత్యు సన్నిధి కరుగుట
యెఱుఁగలేవహో విధిలీల లిట్టివి గద!

49 చేరవచ్చిన యాస్వర్ణకారయువకు
సాదరమున నాహ్వానించి పాదుషాహ
మేల్మియిడి, భూషణాళి నిర్మింపు మనుచు
నాజ్ఞ చేసి, దివాణమ్మునంద నిలిపె.

50 వాని విరహానఁ జేసి నెవ్వగలఁబొగులు
నానెలంతుకతో వివాహమ్ముచేసి
పాదుషాహ యానూత్న దంపతులఁ గూర్మి
మనుచు చుండె వైద్యుని మాట ననుసరించి.

51 కొన్నిదినములు ననినంతఁ గోమలాంగి
తనుపునం దొంటి మిసమిస తనరెనపుడు
దాని మగని కేదో యౌషధం బొసంగ
వానిమేనెల్ల వికృతమై వన్నెతగ్గె.

52 నిండు జవ్వనంబును. గను పండువైన
యందమును గల వాని యందతుకు కొనిన
దాని మనసిప్పు డందవిహీనుఁడైన
వానిఁ గని విరిగె ; నసహ్య భావ మొదవె.

53 "అక్కటా ! పాదుషాహ స్వార్థాభి లాష
నన్నుఁ జంపె ; నిదెక్కడి న్యాయ" మనుచుఁ
జాల దుఃఖించి యా యగసాలియువకుఁ
డంత మొందె ; నా పడఁతుక చింత దీరె.

54 నశ్వరంబును ప్రేమించు నరుఁడు కడకు
క్లేశమును జెంది, కుంది, వినాశమొందు ;
శాశ్వతంబును ప్రేమించు సజ్జనుండు
కడలు లేని యానందంబు వడయఁ గలఁడు.

55 వైద్యుఁడును, పాదుషాయు నా స్వర్ణకారుఁ
జంపు టుచితమే యనెడి ప్రశ్నంబువలదు,

వంప(గలమె
నటికినది వినవె. 14
ప్రవక్త యయ్యును యథార్థంబెఱుంగ
లేక ఖిజరును నిందింప లేదె మూస ?
ఇంక సామాన్య మానవు లెట్లెఱుంగ(
జాలుదురు భాగవతుల విచారములను.

57 వెఱ్ఱి శస్త్రచికిత్సగావించెనేని
బాలు(డేడ్చు, నాతని తల్లి ప్రమద మందు ;
నటులె భాగవతు లొనర్చినట్టి పనుల
కడలు నజ్ఞా(డు, ప్రమదంబునందు జ్ఞాని.

58 భాగవతుల కార్యములు నీ భావనాను
గుణముగా విమర్శించుట కూడని పని ;
వినుము తెలియ(జెప్పెద నితి వృత్త మొకటి
మూర్ఖజనుల భావన తెల్లముగ నొనర్ప.

---

14 ఖురానులోని 'సూర-యె-కహఫ్'లో(గల కథయిది. మూసా ప్రవక్త యొకనా(డు తన జాతివారికి ప్రవచనము చేయుచుండ నొక(డు లేచి,'' 'అయ్యా ! ఈ లోకమున మీకంటె జ్ఞాని యింకొక(డు కలడా ?'' అని ప్రశ్నించును. అందుకత(డు, ''నాకు తెలియదు.'' అని జవాబు చెప్పెను. అంతలో జిబ్రాయీలచట ప్రత్యక్షమై, రెండు నదుల మధ్యచేరుమన(గల యొకానొక భక్తుని నాశ్రయించి కొంత జ్ఞానము పొంద వలసినదని ఈశ్వరాజ్ఞగా(దెలిపెను. మూసాచాలకాలము పయనించి అట్టి భక్తు(డగు ఖిజరును దర్శించి, అతని సహవాసమున జ్ఞానము పొందునిచ్చ ప్రకటించెను. అందు కత(డు, ''ఈ సహవాసమున నుండ(జాలవు. నీచేయు పనులన్నియు నీశ్వరాజ్ఞనను సరించినవైనను నీ బుద్ధికి విపరీతముగా (తోచుచున్నను.'' అనెను. అట(డేది చేసి నను విమర్శించకుండుటకు మూసాఒడంబడెను. ఆ యిరువురును కలిసి ఒక యోడపై నడిని దాటిరి. ఖిజరు ఓడను విడుగ గొట్టెను-దారిలో ఒక బాలు(డెదురయ్యెను. ఖిజరు వానితల నరికివేసెను. ఒక యూరిచుట్టునున్న గోడ కూలిపోగా ఖిజరు దానిని మరల నిలబెట్టెను. మూసా అన్నిటిని విమర్శించెను. ఖిజరు కారణములు తెలిపి అతనిని పంపివైచెను.

వర్తకుఁడు, అతని చిలుక కథ

59 చిలుక నొకడాని వర్తక శ్రేష్ఠుఁ డొకఁడు
పెంచుకొనుచుండె మిక్కిలి ప్రేమతనర
అతఁడు లేనప్పు డదియె గ్రాహకుల తోడ
బేర మాడు, చొంగటి చొరఁ బారఁదరుము.

60 ఎలుకలను బట్టనొక పిల్లి యేగుఁదేరఁ
జూచి యిట్టిటు నెగసె నాకుకము బెదరి,
దాని రెక్కల తాకునఁ డైలభాండ
ములొక కొన్ని నేలంబడి ముక్కలయ్యె.

61 వర్తకుఁడు వచ్చి తన చిల్క వలనఁ గలిగి
నట్టి నష్టము లెక్కించి యాగ్రహించి
చిలుక నెత్తిపైఁ గొట్టి యీఁకలను బీకె,
నంత మౌనము వహియించె నాకుకంబు.

62 కతిపయదినంబు లీలాగు గడచినంత
గోపమును వీడి తనచిల్క గుణగణంబు
లెంచి యెట్లైన మాటలాడించు కొఱకు
నెన్నియో ప్రయత్నములు కావించె నెట్టి.

63 కొట్టుముందు పరివ్రాజకుంబొకండు
జనుచు నుండఁగఁ జిలుక యిట్లనియె నవ్వి,
"ఓయి ! ననుఁబోలె నీ యూఁక యాడ్చిరెవరొ,
పగులఁ గొట్టితివా లైలభాండములను ?"

64 మౌనమును వీడి శుక మట్లు మాటలాడఁ
జూచి పెట్టి హర్షించె నచ్చోఁ గంటి
వార లిది యోగులను వనవలెనె తలఁచి
పలుకు నేమని యాశ్చర్యపడిరి కరము.

65 మూఢ జనులు భాగవతోత్తమునను జూచి
తమ్ము బోలిన వారకా దలచుచుంద్రు.
ఆకృతుల సామ్యముండిన నంత మాత్ర
నక్ష తంలోన సామ్య మెట్లమర గలదు.

66 మంత్రవేత్త లీశ్వర మహిమంచెలియక [15]
మూస నెదిరించి నిచిరి మూఢులగుట;
వారి విద్యలన్నియు మూల వడియె నలని
చేతికట్టు ముందర సిగ్గు చెందునట్లు.

67 ఆకృతి ఘటంబు; గుణమందు నలరునట్టి
జలము; ఘటములన్నియు నొకే చాయనుండు;
గాని భూమెన్నియేని రకాల నుండు
నన్నిరకములకును మూల మయిన దొకటె.

68 జ్ఞాన పరిపూర్ణుడగు దేశిక ప్రవరుడు,
కపట గురువు నొకేరీతి గానిపింత్రు;
తెలిసి యాశ్రయింప వలె దలచి చూడ
నంతరాత్మయె యుపదేష్ట యందటకును.

క్రైస్తవ మతమును నష్టపెట్టదలచిన యూదుల పాదుషా కథ

69 కలడు వినుమొకానొకడు యూదుల ప్రభుండు
క్రైస్తవుల [16] నెల్ల వేళల గష్టపెట్టు
ఏసు పట్ల వైరము మరి మూస పట్ల
భక్తి గలిగి వర్తించు దౌర్భాగ్యుడతడు.

---

15 ఫారూను కాలమున మిసరు (ఈజిప్టు) లోని మంత్రవేత్తలు మూసాను తమవంటి వాడని భావించిరి. వారు తమ మంత్రబలముచే సర్పములను కల్పించి మూసా మీదికి పంపిరి. అతని చేతి కర్ర అజగరమై ఆ సర్పముల నన్నిటిని మ్రింగి వైచెను.

16 నజ్రానీలు పూర్వక్రైస్తవులు

70 ఇరువురు ప్రవక్తలకు భేదమెంచు నతఁడు
తనువులే వేరు వారికాత్మ యననొకటె
వారిరువురు వేరనెడి భావంబు దృష్టి
దోషమునఁ గల్గు; నెండుగాఁ దోఁచు నొకటి.

దృష్టిదోషము గల ఛాత్రుని కథ

71 ఛాత్రుఁ డొకనికి దృష్టిదోషంబు గలదు
కూడ దెమ్మని పంపెను గురువు వాని.
"కలవు రెండిట, దేనిఁదేపలయు ననుచు"
నింటిలో నుండి వాఁడెలుగెత్తి యఱిగె.

72 "కలదొకటె రెండుగా నీకుఁ గానిపించె
పగులఁ గొట్టు మంచొకదాని భ్రాంతి దొలఁగు"
ననుచు గురుఁడాజ్ఞ సేయఁగా నాజడుండు
పగులఁ గొట్టె గుండను నేలపై నడంచి.

73 అంత వానికిఁ గనిపింప దయ్యె నచట
నొక్క కుండయు, గురుడనె, "యోరినీవు
ఒక్కటిని రెండుగాఁ జూచి యున్నదానిఁ
బగులఁ గొట్టితి వెంతయు భ్రాంతుఁడవయి.

74 ద్వేషమే మూలమగు దృష్టిదోషమునకు
ద్వైత భావన గలుగు స్వార్థమునఁ జేసి
కనులు విషయాల తెరలచేఁ గప్పఁబడుట
స్వార్థపరుఁ డీశ్వర ప్రకాశంబు గనఁడు.

75 కారణము లేక యారాజు క్రైస్తవులను
పలువిధాల హింసించి చంపందొడంగె,
వాని మంత్రి యొక్కఁడు దుష్ట పత్రనుండు
బోధ చేసె నీరీతి నా భూపరుసకు.

76 "ప్రభువ : పరమతస్థుల జంప(బాడికాదు
నిందపచ్చు; క్రైస్తవు లెల్ల నీ భయాన
యూదులై కుట్ర పన్నుచు నున్నవారు.
అట్లగుట యుక్తి చే వారి నణ(చవలయు.

77 కొన్ని నాళ్ళు క్రైస్తవులతో(గూడి యుండి
ఎల్లరును సమ్మనటు నటియించి తుదకు
భేదమును గలిగించి చంపింప(గలను
వారిచే వారినే చింతవలదు మీకు.

78 చెవులు ముక్కు-ను గత్తిరించి యటు మీద
పదుగురెరుగనన్నవమాన పరచి నాకు
మరణ శిక్ష విధించు(డమానుషముగ(
బొందెదను క్రైస్తవుల సానుభూతినపుడు.

79 క్రైస్తవ మతాభి మానంబు గలిగి యుంట
నన్నురాజు చంపింప నున్నా(డు కను(డు
మీరు దప్ప నింకెవ్వరు జేర(దీతు
రనుచు విలపింతు(బగవారి మనసు కరుగ."

80 ఇట్లు దుర్మంత్రి ప్రభునకు హితము గర(ప
నట్లె గావించె నా కపటాత్ముడంత(
క్రైస్తవుల నాశ్రయించి దుఃఖము నటించి
వారి తలలోని నాలుక వలె మెలంగె.

81 అరయ(బక్షుల గొంతుల నన్నుకరించి
పలకు దార్చును వంచించి వ్యాధు(డెపుడు
అటులె దుర్మంత్రి క్రైస్తవులందు(జేరి
వారివలె మాటలాడి యాపద ఘటించె.

82 అందుకొరకె ప్రవక్త ముఖ్యాను చరులు[17]
గుణములనె గాక దోషాలఁ గూర్చి యెపుడు
తెలిసికొనువారు; మీఁదికి దేవతా న
మాను లొక్కప్పు లోన సైతాను ఁగుట.

83 ఈశ్వరా! పక్షులట్లు మేమెల్లపుడును[18]
లోభమున వలలోఁడగుల్కొందు మరట!
మంచిచెడులు గుర్తింపని మానవులము:
నీవ కాపాడ వలయు నన్నింటి నుండి.

84 ధాన్యమును గూర్చినాము యత్నమునఁజేసి,[19]
కాని యెక్కడిదో మూషికంబు వచ్చి
తినుచున్నది లోలోన దినము కొంత
ఇంకఁదాలు తప్పలు దప్ప నేమి మిగులు?

85 కలవు వల లెన్నియే నిఁటఁ గాళ్ళఁదగుల
నెట్టి విజ్ఞుఁడైన నొకప్పుడిరికి కొనును
నీ యనుగ్రహ మొక్కింత నిలిచెనేని
తలఁగి పోగల మిటువంటి వలల నుండి

86 ఆత్మయను విహగంబు నత్యాదరమున
తనువనెడి వలనుండి రాత్రంబులందు
విడివడగఁ జేతువది హాని వృద్ధులకును
జింతలకును దూరంబయి చెలఁగుచుండు

---

17 మహమ్మదు ప్రవక్త అనుచరులను 'అస్హాబె_రసూల్' అందురు. వారు మంచి లక్షణముల కంటె జెడు లక్షణములను గురించి అడిగి తెలిసికొనుచు, తమలో నట్టివి కలుగకుండఁ జూచుకొనుచుండిరి. అట్టి యనుచరులలో నొకఁడగు హజ్రత్ హజీఫా ఈ విషయమే తెల్పిఁనాడు.

18 ఇది మౌలానా వచనము.

19 ధాన్య సంచయము పుణ్యసంచయము - మూషికము సైతాను - అరిషడ్వర్గము-

87 ఈశ్వరాయత్త చిత్తుఁడిట్లే సమస్త
చింతలను వీడి దేవుని చేతిలోని
కలము వలెఁ బ్రవర్తించు; లోకంబువాని
పనులు వానివిగానెంచి భ్రాంతిపడును.[20]

88 తెల్లవారఁగ నాత్మలు తిరిగి తిరిగి
మరల దేహములనెడి వాగురలఁజేరు
భగవదాశ్రయమున నోవ పడవవోలె[21]
నుండ గలిగిన యాత్మలత్యుత్తమములు.

89 ఆత్మ భగవదధీనమై యలరునట్టి
భాగవతులెందరో మన పజ్జగలరు.
కాని వారినిఁ గనుఁగొనఁ గనులు లేవు.
తెలిసికొనుటకుఁ దగిన బుద్ధియును లేదు.

ఖలీఫా లైలాల సంవాదము

90 అప్పటి ఖలీఫ లైలతో[22] ననియె నిట్లు
"పడఁతి! అసమాన సౌందర్యవతివి గావు.
ఏల సర్వము త్యజియించి యేడ్చుచుండు
పిచ్చివాఁడయి ఖైసు నీ ప్రేమఁదగిలి?"

91 అతని పలుకులు విని లైల అనియె నిట్లు,
"నోరుమూసి కొమ్మీవు మజ్నూవు గావు.

---

20 ఈశ్వరుని ప్రతినిధియగు యోగిచేయు కనులు వానివి కావు. ఈశ్వరునివి. వాడు ఈశ్వరుని చేతిలోని కలము. దస్తూరి కర్తృత్వము వ్రాయువానికి చెల్లును కాని కలమునకు చెల్లదు. ఇట్లు మౌలానా, స్వర్ణకారుని బంపించిన పాదుషా కథను స్మరింపజేయుచున్నాడు.

21 బల ప్రళయమున ఈశ్వరుడు నోవా (హజ్రత్ నూహ్) పడవను కాపాడెను.

22 లైలామజ్నూల ప్రేమ బగల్వ్యసిద్ధము. ఖైసు లైలా ప్రేమలో నున్మత్తుఁడై మజ్నూనాఁబడెను. లైలా అన రాత్రము. మజ్నూ ప్రేయని యగు లైలా నల్లనిది.

కనుము సన్ను మజ్ఞానదృష్టి కలద యేని
అర్థమగు నాదు సౌందర్య మపుడు నీకు.

92 తన్నుతా విస్మరించి నతండు మజ్ఞు
నిన్ననీపు స్మరించు మానిసివి నీవు
ప్రణయ మార్గంబునందు నేననెడి యెఱుక
పాపమే యనఁబడు నహంభావ కలన.

93 సుప్తులై యీశ్వరుని వైపు జూచువారె
మేలుకని యున్నవారలు ; మేలుకనియు
నీ ప్రపంచంబునే చూచు హీన మతులు
నిద్రితులె ; వారి మెలకువ నిజముగాదు.

94 పక్షి యాకాశమార్గాన బారుచుండ
దానినీడ భూస్థలి దృశ్యమాన మగును.[23]
బుద్ధిహీనుఁడా నీడను, పొందఁబలఁచి
పట్టు వెత్తును పెన్నంటి భ్రాంతుఁడగుచు.

95 వాఁడెరుంగడానీడ వివర మొకింత
దేని నీడయో అది దాని తెరఁగెఱుఁగఁడు
అదియె మూలపస్తుపుగాగ నాత్మఁదలఁచి
అంప దొననున్న బాణమ్మనని యేయు.

96 జీవితపు టంపదొన చెల్లిపోవనిట్టి
చాయ పెంట బర్విడి యేమిచేయగలపు ?
ఈశ్వరుని చాయనే ఆశ్రయింతువేని
తొలఁగు భావన, మరియు వైతొలఁగు నీడ.

97 భాగవతు లీశ్వరుని చాయ వంటివారు
ఈశ్వరుడే సచేతనుఁడన్య మెల్లమృతము.

---

23 ఇచట నీడ యన మాయ.

ఐహికంబగు తాపత్రయంబునుండి
ఈశ్వరుని నాశ్రయించి తప్పించుకొనుము.

98 భాగవతు లీశ్వరుని చాయవంటివారు
అట్టివారి పాదంబుల నాశ్రయించి
మాయనుండి తొలంగు మీ మార్గమందు
నడువవలయు నిబ్రాహీము నుడులు దలంచి[24]

99 చాయ ననుసరించి యెరవిజాడ గనుము
షమ్షుతబ్రీజి పదముల శరణుజొరుము[25]
జ్ఞాన పరిపూర్ణుఁజేరి మార్గంబెరుఁగుము
హిస్సముద్దీను తాదెల్పు నీ విధంబు.[26]

100 మత్సరమ్ములేని మహితుల యెడ మత్స
రమ్ము హ్మదయ కల్మషమ్ము పెంచు
కడఁగి భాగవతుల అడుగుల దుమ్ముపై
దుమ్ముచల్లు మత్సరమ్ము మీద

101 మత్సర గ్రస్థుఁడా దుష్టమంత్రి కథను
వినుము ప్రవచనమిఁక నిట్లె పెరుగఁగలదు.

---

24 ఇబ్రాహీము కథ 'సూర-యే- ఈనాము'లో గలదు. అతఁడు రాత్రిపూట ఆకాశమున ఉజ్జ్వలముగా ప్రకాశించు నక్షత్రమును చూచి, "నా భగవంతుడతడే" అనెను. ఆ నక్షత్రము అస్తమించుట చూచి 'నా భగవంతుడు అచ్యుతుడు — ఈ నక్షత్రము కాదు.'' అనెను. ఈ ఆయుడు కార్పణ్యము స్థూలముగా నిది. దృశ్యమును భగవంతుడని సంభావింపరాదు. సూక్ష్మార్థమిది. దృశ్యము భగవంతునెఱుంగుటకాధారము.

25 షమ్సు తబ్రీజీ మౌలానా రూమీ గురువు. షమ్సు అనగా సూర్యుడు, సూర్యుని ప్రసక్తి యెక్కడ వచ్చినను గురువును స్మరించుట మౌలానా పద్ధతి. చాయ ననుసరించి సూర్యుని గుర్తించుమనగా జ్ఞాన పరిపూర్ణుడగు గురువు సహాయమున పరమాత్మను దర్శించుమని యర్థము.

26 హిస్సాముద్దీన్ జియాపుల్‌హాన్ ఈ మస్నవీ గ్రోత-షమ్సుతబ్రీజి శిష్యుడు. ఆత్మ తత్త్వవేత్త.

వాఁడటులు క్రైస్తవ కులంబువన్నె చెరుప
కపట దేశికుఁడై ధర్మగతులు దెలిపె.

102 ఈశు తత్త్వము ప్రవచించు, నేసుమహిమ
వక్కణించు, జందెము ప్రభావంబు నుడువు [27]
నట్టి వాగ్ధాటి కలరి మహాత్ముఁడనుచు
క్రైస్తవానీక మాడుష్టు గౌరవించె.

103 విజ్ఞులొక రిద్ద రాతని విధము నరసి
నమ్మలేక సంశయిత మనస్కులయిరి
కాని పది రెండు వర్గాల క్రైస్తవులును
గురువుగా నెంచి యతని వాక్కులను వినిరి.

104 పాదుషా వాని కొక లేఖ వ్రాసి పంపె
"నిన్ను నమ్మి నిశ్చింతమై నున్నవాఁడ"
నంచు, నతని నార్వాసించి యాశతుండు
వ్రాసె లేఖలు పంద్రెండు వర్గములకు.

105 ఒకట లిఖియించె దానమే యుత్తమ మని [28]
ఒకట యోగసాధనమే సర్వోత్తమ మని
వ్రాసె, నొకచోన హంతా నిరసన మొకటె
శ్రేష్ఠమనుచు నా కపట దేశికుఁడు దెలిపె.

106 ఒకట లిఖియించె సేవమే యుత్తమమని,
వినయమే ముఖ్యమని వ్రాసె వేరొకనికి,

---

27 ఆ కాలమున సుస్రానీలు (ఏసుమతస్థులు) జందెములు వేసుకొనుచుండిరని మౌలానా.

28 మంత్రి పంద్రెండు తెగల నాయకుల పేర వ్రాసిన సిద్ధాంతములలో కొన్ని. ప్రతి సిద్ధాంతమును జాలిని అపమార్గమున పెట్టు సర్వము కలిగి యున్నది. ప్రతి సిద్ధాంతమును సన్మార్గమును నిర్దేశించునదియే.

దానమే ఉత్తమ ధర్మమని చెప్పుట జాలిలో అహంకారము కలిగించి పరతత్త్వమునకు దూరము చేయుట,

దానము ఉత్తమ మనుట ఖురానులోని మాట. అన్ని ధర్మములలోని మాట. ఇట్లే కడమవి.

నాత్మ బలమును నమ్ము టెంతయిన శ్రేష్ఠ
పథమని లిఖియించె వేరొక పత్రమందు.

107 ఒకట దృశ్యము నిరసించె, నొకట నాత్మ
దర్శనమునకు దృశ్యమాధార మనియె,
ఒకట నివి యన్నియుఁ ద్యజించు టుత్తమమనె,
నొక్క లేఖలో నీషణ లుడుగు మనియె.

108 ద్వైత భావన నొకట నింద్యమనె, నొకట
నెటు లనేకంబు నేకమయ్యెడు ననియెను,
వివిధ సిద్ధాంతములను ప్రవేశ పెట్టి
క్రైస్తవానీకమున నైక్యత ఘటించె.

109 అటు పిదప నాకపట గురుడందటకును
దెలిపెఁదాను వివిక్త ప్రదేశమందు
నుందునని; కొన్నినాళ్లటు లుండినంత
శిష్యులందరు వాని దర్శింప నెంచి.

110 గృహము ముందర నిల్చి ప్రార్థించి రిట్లు,
"స్వామి యెంత కాలంబు మీ సన్నిధాన
వర్తులము గాక తపియింప వలయు మేము
రండు వెలుపలి కింక లోనుండనేల ?

111 శిష్యు లపచార మేదేని చేసి యున్నఁ
బరమ కరుణ క్షమింపఁ గావలయు గురుఁడు.
మాకు మీ యుపదేశ వాఙ్మధురసంబు
గ్రోలు నవకాశ మిండొక కొన్నినాళ్లు."

112 అనుచు బతిమాలు శిష్యుల కాశరుండు
బదులు పల్కె గృహాంతర వర్తియగుచు,
"ఏసు ప్రభువాజ్ఞ నేకాంత వాసినైతి
నాజ్ఞ లేదిఁక వెలుపల నడుగువెట్ట.

113 ఇట్లు బోధించి శిష్యుల నిండ్ల కనిసి,
నాయకుల నొక్క రొక్కర డాయం బిలిచి
యందరకు నొకే రీతి రహస్య ఫణితిం
దెలియం జేసెను చరమ సందేశమిట్లు.

114 "నీ వొకండవె యీ క్రైస్తవానీకమునకు
దేశికుడ వేసు ప్రభువు నా దేశమిదియె.
కనుక, కనుగ్లి నా చెంతం గరచినట్టి
నీతి నేమరక మతంబు నిలుప వలయు."

115 ఇట్లు పండ్రెండుగురు శిష్యులేకరీతి
బోధ వడసి, యచ్చోటు వాసి పోయినంత
నాత్మ హత్య చేసికొని తా నంత మొందె;
పాపులకు సంభవించు దౌర్భాగ్య మదియ.

116 ఈశ్వరుని శక్తి నెరుగక యేసు మతము
లు ప మొనరింప నెంచె మూఢుండతండు.
ఈశ్వరుని శక్తి ముందెంద రెంద రెట్లు
భంగ పడిరో పురాణముల్ బయలు పరచు.

117 మంత్ర తంత్రాయుధాది సమన్వితుడగు
ఫారవూనును కబ్తితో భంగపరచె [29]
వైద్యమందు ధన్వంతరి వంటివారి
మద మడంచెం గరస్పర్శ మహిమ వలన. [30]

---

29 మూసా కాలమున మంత్ర తంత్రముల ప్రభావ మధికము. వాని నన్నింటిని ఈశ్వరుడు మూసా చేతి కట్టి చేతనే పరాస్తము చేయించెను.

30 ఏసు కాలమున వైద్య విద్యా ప్రభావ మధికము. జాలినోస్ వంటి భిషగ్వరు లా కాలమున నుండిరి. ఎంతటి వారిచేతను చక్కబడని రోగములు ఏసు కరస్పర్శ వలన నయమయ్యెడివి. ఆ స్పర్శ వలన మృతులును జీవిపులగు చుండిరట.

118 అక్షరజ్ఞాన శూన్యుచే ననుపమాన
కావ్య నిర్మాతృలోకంబు గర్వమడంచె [31]
సర్వ శక్తి సంపన్నుఁ డీశ్వరుని యిచ్చ
కెదురు తిరుగఁ జూచిన వాని కెవఁడు దిక్కు ?

119 గురుఁడు చనినంత నతని వాక్కులను చెలుప
ప్రతినిధి యొకండు గావలె భర్తతతికి.
ఈశ్వరాదేశ మెల్లర కెరుక పరచ
నవతరింతురు ప్రతినిధు లవనిమీఁద.

120 ఈశ్వరుఁడును దత్ప్రతినిధి యిరువురనుట
ద్వైత మా యిర్వు రొక్కటే తలఁచి చూడఁ [32]
గనులు రెండైన వానిలోఁ గాంతి యొకటె
కాంతి నెఱుఁగుము, కన్నుల గణన వలదు.

121 దీపములు పది వెలిగిన, దేజ మొకటె
ప్రతి నిధులు వేయిన, దత్ప్రభావ మొకటె
వేరు వేరు దేహములఁ బ్రవేశమంది
యేకమగు నాత్మ తోఁచు ననేకమగుచు.

122 వాడి యలుగుల పంపెసు వాడియైన
పలుకు లివి; వాలు లేదేని పాఱి పొమ్ము
కూడదీ కత్తి నొఱలోన గ్రుచ్చవైతు
నజ్ఞులు పథంబు దప్పెద రనెడు ధీతి.

---

31 మహమ్మదు అవతరించిన కాలమున సాంస్కృత ప్రభావ మధికము. ఎంచలో మహా కవు లుండిరి. కాని అక్షర జ్ఞాన శూన్యుఁడగు (ఉమ్మీ) మహమ్మదు నందు వారి విద్యలన్నియు నడుగంటెను.

32 ఇది షఠీయమతుల విరుద్ధ మనిపించు అద్వైతము. కాని నిజమునకు విరుద్ధము కాదు. సర్వ మతముల ప్రవర్తకము గొనవించువలయు ననునది ఇస్లాము సిద్ధాంతము. "దీప ములు పది వెలిగిన తేజ మొకటె" అనుట యదియే.

123 ఆ పదియు రెండు తెగల నాయకులు చేరి
తగవులాడి రాచార్య పదవికి గాను.
కత్తులను దూసి యందరు గలియఁ బడీరి
కడకు మడసి చనేకు లకారణముగ.

124 దారు నిర్మిత ఖడ్గంబు దాల్చి, కదన
రంగమున దిగితేని పరాభవంబె
లుగుఁ గావున శాల ఖడ్గంబు గొనుము;
ఆయుధాగారమంతయు నరసి యరసి.

125 ఆయుధాగారమునఁ జెలు నవని యెల
జ్ఞాన మయుఁడగు గురుని వాక్యంబె కత్తి
దానిఁ గొని యరిషడ్వర్గ దమనుఁడవయి
అతులితంబగు నానంద మంది మనుము.

126 కపట గురువు నిన్ మాయలోఁ గటివైచు.
జ్ఞానమయుఁడగు గురువు మోక్షంబునిచ్చు.
ఉత్తముని సహవాసి తాసుత్తముఁడగు
సధము గూడియుండిన వాఁడు సధముఁ డగును.

మటియొక యూదుల రాజు కథ

127 మటియొకఁడు యూదు రాజు, దుర్మార్గ గామి
చిచ్చుకడ విగ్రహము ప్రతిష్ఠింపఁ జేసి
ప్రజల నెల్లర బెదరించి పట్టి తెచ్చి
దానిముందు సాగిలం బడఁగా నొసఁగె.

128 చిచ్చు కడ విగ్రహమ్ము నర్చింపు మనుచుఁ
బుత్రవతినోర్తు బాధించె భూవిభుండు.
ఆమె భక్తురాలీశ్వరాయత్త చిత్త,
రాతి బొమ్మకు మ్రొక్క నిరాకరించె.

129 క్రోధ వివశుఁడై యాయమ కొడుకుఁ బట్టి
అగ్ని శిఖలలోఁ బడవైచెనా ప్రభుండు
కన్నవారెల్ల రేడ్చిరి, కన్నతల్లి
దుఃఖ విహ్వల యై మ్రొక్కఁ దొరకొనియెను.

130 అంత నగ్నిలో నుండి యాయమ కుమారుఁ
డెల్లవారును వినుచుండ నిట్లు పలికె,
"జనని నాకొఱకింత విచారమేల?
మ్రొక్కఁబోకు మీ బండల మ్రోల నిలిచి.

131 శత సహస్ర వసంత శోభిత లతాంత
వాటికయె కాని ఇయ్యది వహ్నిగాదు
అలక లీలు[33] గాంచిన మనోహర వనమ్ము
గాంచ నిచ్చగింతువ యేని కదలి రమ్ము.

132 బయటఁగల ప్రపంచము పాప బంధురమ్ము
రమ్మిచట నీశ్వరానుగ్రహమ్ము గలదు.
జలము వంటిదీయగ్ని ; యచ్చట గలట్టి
జలమె యగ్ని యీ సత్యము తెలియరమ్ము."

133 తనయుఁ డటులాడు చుండ నాతన్వియలరి
అగ్నిలో నురికెను సంశయంబు విడిచి,
అచటఁగల వారెదో తన్మయత్వ మెసఁగఁ
దదను సారులై చూకి రందఱును గూడి.

134 అట్లు చిచ్చులోఁ బడు వారి నాపుటకయి
రాజ దూతలు చేయు నార్భాట మెల్ల
వ్యర్థమయ్యె ! దుర్మార్గుఁడా యవని విభుఁడు
అట్టమటంబడి యగ్నితో ననియెనిట్లు.

---

33 ఖలీలు అనమిత్రుడు. ఇబ్రాహీమును ఈశ్వరుడు మిత్రుని వలె రక్షించెను గనుక అతనిని ఈశ్వర మిత్రుడందురు (ఖలీలుల్లా). నమ్రూదు ఇబ్రాహీమును అగ్నిలో బడవైచెను. ఆయగ్ని పుష్పవన మయ్యెను.

135 కాల్చువాఁడవు గద, మంచు కరణి నిట్లు
చల్లఁ బడి కూరుచుంటి వాశ్చర్య మొదవె.
మాయయో, మంత్రమో, యోగమహిమయో, గ్ర
హింపకున్నాఁడ, నీ తేజ మెందు ఁబోయె ?

136 నసఁగ సగ్ని యిట్లనియె, "నాయందు మార్పు
లేశమేనియు లేదు, భూమీశ ! నాకు
బలము లేదీశ్వరా జ్ఞాను వర్తి నెట్లు
కాల్చఁ గల నీశ్వరాజ్ఞయే కలుగనపుడు ?

137 తురకమానుల కుక్క [34]యెక్కరణి హితుల
సహితుఁడను గని మెలఁగునో యటులె నేను
నీశ్వరాయత్త చిత్తుల నితరుఁడను గ్ని
హించి మెలఁగెద, యజమాని యిచ్చనెరిగి.

138 అనిన ఁగుపితుఁడై యా దుర్మదాంధుఁ డపుడు
పడియెనగ్నిపైఁ జతురంగ బలము తోడ
నగ్నిశిఖలంబరంబంట నప్పళించి
కాల్చి బూడిదగాఁ జేసె క్షణములోన.

పంచతంత్రకథ

139 చదివినావు హితోప దేశమును పంచ
తంత్రమును పిల్ల వాండ్ర గాధలుగఁ దలఁచి
అంతరార్థము నరసి పఠింతు వేని
కలదు వేదాంత మందును గర్భితమయి.

140 చట్టమగు నరణ్యమున సత్వములు కొన్ని
స్వేచ్ఛ మెయినుండె నే చీకు చింతలేక

---

34. తురకమానుల కుక్కలు పరిచితులను ఆదరించును. అపరిచితుల మీఁదఁ బడి కరచును.

సింహమొకటి యావనమును జేరినంత [35]
జంతు సంతతి కొదవెను సంకటంబు

141 అడవిలోని మృగంబుల ననుదినంబు
మెసవు చుండె సింహము మారి మసఁగినట్లు
దిగులుపడి యొక్కచోఁ జేరి మృగములెల్ల
పన్నెనొక యుపాయంబు నాపద గడవగ.

142 కొన్ని మృగములు మృగరాజు సన్నిధాన
మందిటులు విన్నవించె,'' ప్రత్యహము మీకు
భుక్తిగా నొక్క మృగము బంపుదుముగాని
కనికరింపుఁ డన్నిటిఁ జంపి తినుట యుడిగి."

143 సింహమునియె, "మీరందరు చేరినన్ను
మంచి మాటల వంచింప నెంచినారు.
వంచనము పొందియున్నట్టి వాఁడఁగాన
మరల వంచింపఁ బడుట నామతము గాదు.''

144 అనఁగ మృగము లిట్లనియె: "మహాత్మ ! నీవు
విజ్ఞుఁడవు, చెప్పనేటికి విధిని గడవఁ
బూనియత్నించుటిది యెట్లు పొసఁగునయ్య !
ఈశ్వరుని నమ్మి తృప్తిమై నెసఁగు టొప్పు.

145 దైవమును నమ్మినట్టి యధార్మికునకె
యత్నమొప్పు : శ్రేష్ఠము తృప్తి యనఁగ వినవె," [36]

---

35 ఇచట సింహము నైతాను_కుంచేలు సాధకుఁడు.

36 యత్నము, తృప్తి అను వాని గురించి మౌలానా యిచట చాల ప్రసంగము చేసి యున్నాఁడు. దేవుని నమ్మియుండుట మంచిదని జంతువులు, పురుష ప్రయత్న మవసరమని సింహము చాల రదవు చర్చించును_ ప్రవక్త వాక్యమొకటి యిచట ప్రస్తావింపబడినది. ఒక అనుచరుడు ప్రవక్తను దర్శింపవచ్చి, "అయ్యా! నా యొంటెను కట్టివైతునా లేక దేవునిపై భారమువదలి విడిచి పుత్తునా?'' అని ప్రశ్నింప ప్రవక్త, "ఒంటెను కట్టి వైచి దేవునిపై భారము వదలుము.' అని వచించెను.

అని యిటులు పెక్కురీతుల నా మృగములు
చెప్పి సింహము నొడఁ బరచెను చివరకు.

146 జంతుజాలము సభచేసి, చాలప్రొద్దు
చర్చ లొనరించి. దిన మొక్క జంతు వరిగి
సింగమున కోగిరంబుఁగాఁ జెల్లు ననుచు
నియమ మొనరించి, కావించె నిర్ణయంబు

147 నియమ భంగము కానీక, నీతితోడ
రోజు కొక్కటిగా మృగరాజు కడకుఁ
బంపుచుండె సింగమును వంచింప లేక;
అంత నొకనాఁడు కుందేలు వంతు వచ్చె.

148 ఒక్క నాఁటికిఁ దీరనీ చిక్కులెల్ల
ఎంతకాలము మృగజాతి యంతమొందు
ఘోర దుర్దశ కొనసాగు? మీర లెల్ల
తీరి యోచించుఁడంచు కుందేలు పలుక,

149 ఆడి తప్పుట మన జాతి పాడికాదు
నీవు దుశ్చింతచే నిట్లు నీతి తప్పి
మచ్చదెత్తువె? యని పల్కి హెచ్చరించె;
శశము వచియించె నిట్టుల శంక వీడి.

150 ఒక్క చక్కని యుక్తి నేనూహచేసి
యుంచితిని, దాన మీ కెల్ల మంచి జరుగు
ప్రాణ రక్షణ జరుగు, హర్యక్ష విభుని
వలని బాధయుఁదప్పును; వలదనకుడు.

151 సృష్టి పుట్టిన దాదిగ దుష్ట శక్తు
లెప్పు డెప్పుడు పై కొనె నప్పు డెలమి
స్వీయ జాతుల రక్షింప సిద్ధ పురుషు
లవతరించిరి దెల్లరి కవగతంబు.

152 తమ్ము గాపాడువారల నెమ్మనములు
నెరుగజాలక యజ్ఞాన పరత వారి
సర్వ సామాన్యులని యెంచి సరకుగొనరు
జాతి వారల నాదిగా జరిగెనిట్లె.

153 శమము పలుకుల నా జంతుజాలమెల్ల
నాలకించియు, నిది నీకు నలవి యగునె:
మృత్యువే సంభవించును; సత్య మిదియ
యనుచు వారింప జెవుల పోత్రడురు లేక.

154 ఈశ్వరాదేశమిది, బలహీనులకును
దైవ మిట్టి యుపాయంబు లొనె చూపు
పులులు. నేన్గులు, సింగముల్ తెలియలేపు
మధుప మెరిగిన మార్గంబు, మరువ జనదు.

155 ఆదమునకెట్టి సుజ్ఞానమబ్బె: నదియ [37]
పావకుని నుండి, తేజస్సు పలన నెపరు
పుట్టి నారలో వారికి బొసగలేదు,
ఎవరికేమి లభించునో యెటు తెలియు?

156 దుగ్ధ పానార్థమై దూకు దూడ మూతి
కట్టి వేతురు. లౌకిక కర్మలెరిగి
పారమార్థిక విద్యలు నేరనట్టి
వారు లేగల బోలినవారు గాదె.

157 ఇలను పారమార్థిక విద్య నెరుక గలుగు
వారలెవ్వరో తెలిసినవారలెవరు?
అనుచు పల్కిన కుందేలు నరసి కడకు
నీ యుపాయంబు తెల్పునియె మృగములు.

---

37 భగవంతుడు ఫరిష్తాలను (దేవ దూతలు) తేజస్సు నుండి, సైతానును అగ్ని నుండి, ఆదమును మట్టి నుండి పుట్టించెను. ఆదముకు మాత్రమే వస్తు పరిజ్ఞాన ముండెను.

158 "కూర్మి నెవరైన సలహాలు కోరిరేని
తెలుపు మంచు పైగంబరు పలుకలేదె?"
భావమెల్ల నిగూఢమై బరగునట్లు
సాటివారలతో నిట్లు శశము పల్కె.

159 పలుకరాదు రహస్యము పరులతోడ
దర్పణము మీఁద నూదినఁదరుగకున్నె
వన్నె? గుట్టు నమాయకు లెన్నఁడైన
వెల్లడించక దాచుట వింటి మొక్కొ!

160 మర్మ విషయంబు విన్ననమాయకులకు
మది వికారము జనియించు, విదితమగును
గుట్టు; దాన నపాయము బుట్టు గాన
మూఁడు విషయాలు గుట్టుగాఁ జూడుమనిరి.

161 కరము, యానంబు, సామగ్రి, గమ్యమనెడు [38]
మూఁడు, పరులకుఁ దెలిసిన కీడు మూడు
ననుచు వచియించెదరు బుధులైన వారు
సత్య మీ మాటలంచును శశము చెప్పె

162 మది రహస్యము పరులకు విదిత పరుపఁ
గూడ దెప్పుడు; తప్పని నాఁడు దాని
రూప కోత్ప్రేక్షలన్, నేర్పు రూఢి పడఁగ
వ్యక్తపరతురు; కానీరు వాచ్యమెపుడు.

163 అనుచరులతోడ మాటాడు నవసరమున
వ్యంగ్య వచనాలె పల్కె ప్రవక్త, తొల్లి
తెలియుడంచు, రహస్యంబు తెలుపకుండ
చెలగి కుందేలు సింగంబుఁ జేరఁబోయె.

---

38 ప్రయాణము, ప్రయాణ సందర్భమున వెంటగొను సామగ్రి, గమ్యము, ఇవి మూడును వెల్లడింపబడినచో ప్రయాణకునకు దొంగలవలన, దుర్మార్గులవలన అపాయము కలుగవచ్చును.

164 ఆకలికిఁ దల్లడిల్లుచు నాగ్రహాన
మండి పడుచుండె సింహము మాటతప్పె
నంచు మృగములు; దవ్వులన మితభయము
గదుర నేతెంచు కుందేలు కానఁబడియె.

165 చూచినంతనె కోపము చుక్కలంపె
దిక్కులదరగ గర్జించె నొక్కపెట్టు;
అంత కుందేలు, దేవరా! అభయమిమ్ము;
ఆలసించిన కారణ మాలకింపు.

166 నేను మరి యొక కుందేలు నిన్ను జేర
వచ్చుచుండగ క్రోవలో వచ్చెనెదురు
సింగ మొక్కటి, మమ్ములఁ జెనకి యెటగ
మించు చుంటి రటంచు గర్జించి పలికె.

167 కలఁడు మమ్ముల నేలెడు గండు రేడు
వాని సేవార్థమై యేగువార మేము;
మమ్ము వదలుము లేకున్న మాకు నీకుఁ
జేటు గల్గు నటంచును చెప్పినాము.

168 నా సమాధానమును విని నాల్గు దిక్కు
లదరు నట్లుగ గర్జించి యాగ్రహాన
ఈ వనంబున కంతటి కేనుదక్క
వేరొకఁడు రేఁడు గల్గునె? చింతయయ్యె!

169 అనుచు బలిమిని మముబట్టి యాపె నచట
నెంతయో వేడఁగాఁ దనచెంత నొకని
ఇల్లడంబుంచుకొని పంపె నిటకు నన్ను,
వచ్చితిని మీకు తెల్పెడు వాంఛతోడ.

170 వదల వలసెను మిక్కిలి బలిసినట్టి
శశము నీక్రోవమేమింక సాగలేము

భుక్తి కోరితివేని నీ భుజబలాన
నడ్డు తొలగించు శత్రువు ననుచుఁ బలికె.

171 విన్నయంతనె సింహము వేగ నచటి
కేగుదము కమ్ము కమ్మని వేగిరింపఁ
దన యుపాయము పారిన దనుచు లోన
సంతసించుచు రేనితో సాగిపోయె.

172 తప్పుదారుల నడవిలోఁ ద్రిప్పుఁ ద్రిప్పి
కడకుఁ జేర్చెను, మగుల నగాధమైన
పాడువడినట్టి యొక నూతి పాత్రమునకు
తొంగి చూచె సింహము మది తొందరింప.

173 చెట్టు చేమలు తృణరాశి, శీఘ్రగతిని
జలములో కొట్టుకొని పోవు టిలను గలదు
పర్వతములు ప్రవాహానఁబడి గమించు
టెన్నఁడైనను వింటిమే? ఇదియె వింత!

174 మూస, ఫారూను సైన్యపు మూకనెల్ల
ఒక మహానదిలో నీడ్చె నుద్ధృతముగ;
మశక మొక్కటి నమ్రూదు మరణమునకు[39]
కారణంబయ్యె: చోద్యముల్ కలుగుచుండు.

175 మంత్రి మాటలు ఫారూను మనసు కెక్కి
జీవితార్థంబు నెల్లయుఁ జెరచెఁ గాదె
మేటి నమ్రూదు సైతాను మాట వినుట
వలన చెడిపోయె; దుష్టము పరులమాట.

---

39. నమ్రూదు అను రాజు ఈశ్వర భక్తుడఁగు ఇబ్రాహీమును అగ్నిలో పడద్రోచెను. తన మిత్రుడగు (ఖలీలుల్లా) ఇబ్రాహీమును రక్షించుటకై ఈశ్వరుఁడు అగ్నిని పూల తోటగా మార్చెను. దుర్మార్గుడగు నమ్రూదు పోమ తన ముక్కులో చొచ్చుట వలన మరణించెను.

ఫారూను మంత్రి హామాను. అతడు దుర్మంత్రి.

170 మరణ మాసన్న మైనచో మానవునకు
యిష్ట మగును విచక్షణ; లోకమందు
శత్రువే మిత్రమని సహ్మ చచ్చు; గాన
నీశ్వరునె సర్వదా భజియింప వలయు.

177 జగతిలో జంతువుల నెల్ల చక్రవర్తి
యై సులేమాను పాలించు నప్పుడు రొల్లి [40]
పక్షు లతనికో తమ తమ పాటవముల
పరిచయము సల్పుకొనె నేకభాషలోన.

178 ఇలను భాషలనేకముల్ కలవు గాని
హృదయ భాష విశిష్టమై యెన్న బడును
భాష లందున కలయిక బరగనేమి
కరము శ్రేష్ఠము హృదయముల్ కరిగెనేని.

179 వడ్డపిట్ట యొకటి సాహ్వభాషు దరిసి
ప్రభువరా! నేను మబ్బుల బాటలందు
బర్వులెత్తుచు భూమిలో బారుచుండు
నీటి యున్కిని గనిపెట్టి నేర్తుననియె.

180 జలము భూగర్భమందెటు జాలువారు,
నెంత లోతున నున్నది, యెటుల బైకి?
మట్టిలో రాతిలో నీటి మర్మ మెరుగు
శక్తి కలవాడ, నుండు నీ సైన్యమంత.

181 పిట్ట ప్రార్థన మన్నించె ప్రీతి తోడ
చక్రవర్తియు; సైన్యముల్ సాగువేళ,
నగ్రగామిగ జరియింప ననుమతించె
వాయసంబొక్కటిదిగాంచి ప్రభువుతోడ.

---

40. సులేమాను (సోలమన్) ఈశ్వరాజ్ఞచే సమస్త భూతములకు చక్రవర్తిగా నియమింప బడెను.

182 స్వామి! ఈ పిట్ట మాటలు సత్యమగునె
తప్పు మాటలఁబొందె మీ మెప్పు, కాక
యట్టి నేర్పుంట నిజమేని, యంధునట్లు
బోయ పలలోనఁ బడుఁబెట్టు పొసఁగు ననెను.

183 సత్యమెరుగఁగఁ గోరినచక్రవర్తి
పిలిచి యడిగెను వడ్రంగి పిట్టనపుడు;
పలికె నా పిట్ట నిశ్శంక, ప్రభునితోడ
చెనఁటి మాటలు వినకుము చేటు కలుగు.

184 కనులపై మృత్యువను తెర కప్పినప్పు
డెద్దియును చూడఁగాఁజాల నిది నిజంబు
ఎంతవారికిఁ దప్పునె, ఇనుడు శశియు
గ్రహణమందున చిక్కరే కాలవశత.

185 ఈశ్వరుని సృష్టి మృత్యువు; సశ్వరములు
దేహ ధర్మంబు, లీరసుర్ ధీపటిమయు
చావుదాపైన పనిజేయ జాలునొక్కొ?
తత్వవేత్త యావమునకె దప్పలేదు. [41]

186 చంకలో నెత్తుకొని తాను శశము నపుడు
సింగమాత్రుత బావిలో తొంగిచూచె
నొక్కసింహము కుండేలు నొడిసి పట్టి
కానబడె నందుఁదనవలెఁగాతరమున.

187 తన విరోధిని గనినంతఁదనుపు మరచి
యాగ్రహంబున కుండేలు నచట విడచి
స్వీయ బింబమె వేరొక సింగమంచు
భ్రాంతివడి నీటిలో దూకి యంత మొందె!

---

41. ఇచట తత్త్వవేత్త యన వస్తు పరిజ్ఞానము కలవాడని భావము.

188 జంతు లోకంబు తమ గాఢ శత్రువిట్టు
లంతమైపోవ పులకిత స్వాంతమయ్యె
యుక్తితో శత్రువును కూల్చి ముక్తి నిచ్చె
శశమటంచు ప్రశంసించె సమ్ముదమున.

189 ఈశ్వరుని దయకల్గిన నేమి కొదువ ?
అల్పులయ్యు బలాఢ్యులై యలరగలరు!
ఆపదలనుండి తమ్ము దాచుధికశక్తి
కాచుకొందురు భగవాను కరుణ వలన!

190 శశమటుల పల్కె, "శత్రువు చచ్చెననుచు
నుబ్బి పోకుఁడు మీరింక నొక్క పెద్ద
శత్రువును లోఁబరచుకొనఁ జాలనట్టి
యత్నమును చేయవలయు మనందరమును.[42]

ఖలీఫా ఉమర్ - రోము రాయబారుల కథ

191 ఉమరు[43] నన్నిధానంబున కొక్కనాడు
రూము సామ్రాజ్యపు నియంత ప్రేమమీర
రాయబారినిఁ బుత్తెంచె రకరకాల
పారితోషికములు సమర్పణము సేయ.

192 అట్లు వచ్చిన దూతకు నాఖలీఫ
మనికి పట్టెండుఁగానరాకునికి నతఁడు
తాను దెచ్చిన వస్తువితాన మెచటఁ
జేర్పవలెనని ప్రజలఁ బ్రశ్నించుచుండె.

193 ప్రజలిటులు పల్కిరారాయబారి తోడ,
"మాఖలీఫ విశ్రుతుఁడె శ్రీమంతుఁడనఁగఁ

42. ఇచ్చట పెద్ద శత్రువన ఎక్కడలోయనమైన మనస్సు.

43. హజ్రత్ ఉమర్ రెండవ ఖలీఫా. మహమ్మదు దామపార్శ్వానువర్తి. ఉమరు నిరాడంబరుడు, మహాయోగి అని ప్రతీతి

గాని ప్రాసాదమునఁగాదు కావుకంబు;
ఆత్మయును సౌధమతని విహారభూమి.[44]

194 ద్వైత భావన కలుగు హృదయము నీది
అతని యాత్మ సౌధంబు నెట్లరయఁ గలవు?
అట్టి భావన తొలఁగించి యవలనీవు
చూడు మాత్మసౌధమ్ము, తేజోమయమ్ము.

195 విషయవాంఛలు ప్రియునిఁ[45] గన్పింపనీక
కనులలోఁ గ్రుచ్చుకొని నట్టి కంటకములు;
వానిఁ దొలగించి కనుమెల్ల వెవులందు
నతఁడె కనుపించు నన్య మెయ్యదియు లేదు.[46]

196 వినవొ, నీవు మహమ్మదు విధమరంబు
దూరమున నుండె నగ్నికి, ధూమమునకు[47]
నెల్లవేళలఁ బరమాత్మ యెట్టయెదుట
మెలగు చుండె, మోదంబునఁ జెలఁగు చుండె.

197 దృష్టిగల వారలణువునఁ దీవ్రకరునిఁ
జుక్కలందున చంద్రునిఁ జూడఁగలరు
రెండు కనులపై వ్రేళ్ళు చేర్చితివయేని
ఏమి చూడఁ జాలెదవు, వచింపుమయ్య.!

198 అడిగి రెట్లుముక్తి లభించునని యొకప్డు
నోవ[48] నతని ప్రజలు; దానికావిదగ్ధుఁ

---

44. ఎల్లపుడును అంతర్ముఖుఁడై ఈశ్వరసన్నిధానమున వర్తించువాడని రాత్పర్యము.

45. సూఫీ సంప్రదాయమున గురువు, లేక ఈశ్వరుడు.

46. "హమ్-ఊస్త్" అంతా అదియే.

47. అగ్నియు, ధూమమును అనగా మనస్సు, విషయవాంచలు.

48. 'నోవ' (హజ్రత్ నూహ్) ఒక పైగంబరు. ఇతని శాపము వలన నాస్తికులను ముంచివేయుటకై జలప్రళయము సంభవించెను.

డిట్లు పలికె " నీశ్వరుఁడొకఁడెల్లరకును
వాని నమ్మి రసూలు సువార్త వినుఁడు."

199 . ప్రజల కది రుచింపమి, చుట్టు వస్త్రములను
గట్టుకొనిరి; చెవుల దూది పెట్టుకొనిరి:
కన్నులుండియు నంధులై కూటఁబడిరి;
ఈ వటులె మాయలోఁ బడనేల చెపుమ.

200 నరుఁడనగ దృష్టియే, తదితరము చెత్త;
ప్రియునిఁ గనఁ జేయునట్టిదే దృష్టి యనఁగ
ఈశ్యరునిఁ జూడ నట్టిది దృష్టిగాదు
ఈశ్వరుఁడు దప్ప నితరుఁడు హీతుఁడుగాఁడు.

201 ఈ యుపన్యాసమును విని రాయబారి
యుత్సుకుండయ్యెఁ గడుఁగడును మరుఁజూడ,
తాను దెచ్చిన వస్తు వితాన మచట
దించి, యున్మత్తుఁ డట్లు భ్రమించుచుండె.

202 ఈ యవనికెల్ల భూషణ ప్రాయుఁడైన
వ్యక్తి, ప్రాణంబువోలె నవ్యక్తలీల
నవనినెట దాగెనోయని యబ్బురపడి
తిరిగెనాదూత జిజ్ఞాసఁ తీవ్రమగుట.

203 "కలడు పొమ్మ ఖర్జూర వృక్షముల నీడ
నేలపైఁ బవళించి మా పాలకుఁడని
గ్రామ్య వనిత యొక్కతె తెల్ప, రాయబారి
పోయి చూచె దూరాన నాశాయనికుని.

204 రాయబారి యువరును దూరమునఁ జూచి
గడగడ వడంకె, నెడదలోఁ గని కరంబుఁ
జూపులకు భీకరంబగు రూపుగలగి
యనభిగమ్యుఁడు సభిగమ్యుఁ డతఁడొరులకు.

205 ప్రీతి పాత్రమగుటయును, భీతిగొలుపు
టనున మొండొంట నొంటిని యట్టి గుణము
లతనిఁ గని దూత తలపోసె నాత్మలోన
"ఇది యపూర్వము, నేజూడఁ నిట్టివాని.

206 ఎందరో చక్రవర్తుల నే నెఱుఁగుదు
నెందటినొ చేరి గొలచితి నిన్ని నాళ్ళు
పులుల గాంచితి, రణములఁ బోరియుంటి
కాని యిట్టి భయం బెఱుంగ నొకనాఁడు.

207 ఇచట నిద్రించు నితని నీక్షించినంత
భయ వివశమయ్యె నింద్రియ పంచకంబు.
ఇతని వలని భయంబు గాదితనిలోని
యీశ్వర ప్రకాశమె దీని హేతు వగును.

208 ఎవఁడపత్యార్థముల సృజ్జగించి సతము
నీశ్వరునకు భయంపడు, నితరములగు
సర్వ విషయము లతనికే జడియుచుండు;
అన్నిటికి భయపడుచుండు నన్యఁడెపుడు. [49]

209 నిదుర మేల్కాని తనముంచు నిలిచియున్న
రాయబారినఁ గని యనురాగ మెసఁగఁ
జెంతఁ గూర్చుండ నియమించి, చిత్తగించె
నతఁడొసర్చు సలాముల నా ఖలీఫ.

210 భయ పడెడు దూత కాతఁడభయమొసంగె.
వీరవరులట్లు చేయుట వింత గాదు.

---

49 "భగవంతునకు వెఱచు వానికి అన్నియును వెఱచును. తదితరమునకు వెఱచు వానిని సమస్తమును వెఱికించును." ఖురాను లోని మాట.

ఈశ్వరుఁడు భీత హృదయులకెల్లపుడును
కరుణ వెలయ నాశ్వాసంబు గలుగఁజేయు. [50]

211 రాయబారితో నుమరాదరణము మీర
నాప్తతముఁడగు నీశు కళ్యాణ గుణగ
ణంబు గూర్చి ప్రసంగమొనర్చె; పిదప
భాగవతుల చరిత్రంబు బ్రస్తుతించె. [51]

212 ఆ పిదప జీవుని యవస్థ లతఁడొనర్చు
యానమును స్పష్ట మొనరించె నా ఖలీఫ:
ఆదిలేనికాలము, పరమాత్మ నెలవు,
నెఱుక పరచె దూతకు సవిస్తరము గాఁగ.

213 అననుఘాత మపరిచ్ఛంబయిన యట్టి
యంతరిక్షంబు నందాత్మయనెడు పక్షి
యెగురునట్టి విధానంబు నెఱుఁగఁజేసె.
బంధితాత్మలకది పట్టుపడదెవుడును.

214 హయము వేగవంతము; రౌతతినిపుణుఁడు
సాధకుండు జిజ్ఞాసువాచార్య వరుఁడు
జ్ఞాన పరిపూర్ణుఁ డింకేమి కావలయును ?
తత్త్వబోధ కావించె మాతకు ఖలీఫ.

215 ఉమరతనికిఁ దత్త్వోపదేశము నొనర్పఁ
బూనుకొనెఁ బాత్రుఁడనియెది బుద్ధిఁజేసి
సారవంతమౌచోట బీజంబు నాటఁ
గడఁగు వారలు లోకోపకర్తలుగద.

---

50 కేవలము ఈశ్వరునకే వెఱచు వారిని ప్రాణ ప్రయాణ సమయమున దేవదూతలు, "వెఱవకుఁడు— ఐహిక విషయముల చింత వదలుడు. ఈశ్వరుని అనుగ్రహము పొందుడు." అని ఈశ్వరాజ్ఞచే నాశ్వాసింతురని ఖురాను ప్రవచనము.

51 ఇట భాగవతులన వలీలు— ఈశ్వర తత్త్వ మెరిగినవారు.

216 "బంధనలు లేని యీ యాత్మ బంధితమయి
దేహమునం జిక్కనెందుకు ? తెలుపుడనుచు,
దూత ప్రశ్నింప సుమతి ప్రత్యుత్తరించె,
"నేమి చెప్పుదు, నిది పరమేశ్వరాజ్ఞ." 52

217 కలది లేనిదా. లేనిది కలది యౌను,
పూలు విరిసించు, మేఘమంబువులు గురియు.
చని ప్రకాశించు, పెలుగొందు చిత్రచయము,
ఈశ్వరాజ్ఞవలన నిది మెల్ల జరుగు.

218 ఇదియొ, అదియొ అనుచు వితర్కించు వాని
కెదియొ చెవినూదు నెల్లప్పుడీశ్వరుండు.
తెలిసి మెలగిన మనుజుడు తీర్థుడగును,
భ్రాంతుడగు వాడు తబ్బిబ్బుపడును, జెడును.

219 ఇటి సందిగమంచు నీ విరికి కొనకు.
చెవిని సంశయమను దూది చేర్చుకొనకు.
ఈశ్వరాజ్ఞను గుర్తించు వేని యీ స
మస్త విశ్వము కరతలామలక మగును.

220 అదుగు చున్నాడ వతి సూక్ష్మమైనదాని
నాత్మ విషయంబు వివరింప నలవియగునె :
వినుము కొన్ని సూచనలు గావింతుదీన
గలుగుగావుత లోకోపకారమనుచు.

---

52 'కుస్' (అగుత) అను కల్మాను ఈశ్వరుడు ఉచ్చరించినంత నీసమస్త విశ్వము రూపొందెనని ఖురాను వాణి.

221 అంతయును తద్వశంబని యాత్మనెఱుఁగు ; [53]
స్వవశమనుకొనుటెంతయుఁ జాపలంబు;
తద్వశ స్వవశంబులు తత్త్వవిదులె
ఱుంగునవి వాని నితరు లెఱుంగలేరు.

222 శుక్తిలో నిల్చియున్నది మౌక్తికమ్ము,
వెలుపలను నిల్చినది వట్టి జలకణమ్ము,
ఇనుము పరుస వేదినిఁ దాకెనేని పసిడి,
మృగము కడుపులో రక్తము మృగమదమ్ము.

223 స్వవశమే తద్వశంబున సమసిపోయి
శ్రేష్ఠతమ మౌనటంచు గుర్తించవలయు,
తెలియుదువుగద యెట్టిదో దేహశక్తి
ఆత్మశక్తి మరెట్టిదో అరయుమయ్య !

224 నగములను పిండిగొట్టె మానవుని శక్తి; [54]
చంద్రబింబముఁ జీల్చె నీశ్వరుని శక్తి ; [55]
చాలు నీ రహస్యము నింక చాటవలదు,
విశ్వమే తల్ల క్రిందగు వెల్లడింప. [56]

---

53 జబర్, ఎఖ్తియార్ అనునవి సూక్ష్మాలి సూక్ష్మములగు ధర్మ విషయములు, 'సర్వమునకు కర్త భగవంతుఁడు— మనము నిమిత్త మాత్రులము' అను కొనుట జబర్ (తద్వశము). "మన పనులకు మనమే కర్తల మనుకొనుట ఎఖ్తియార్. (స్వవశము). ఇవి రెండును సరిగా గుర్తింపకుండిన ప్రమాదము. సర్వమునకు కర్త భగవంతుఁడని మానవుఁడు ఇష్టవచ్చినట్లు ప్రవర్తించుట ప్రమాదము— మన పనులకు మనమే బాధ్యుల మనుకొనిన భగవంతుని ప్రసక్తియుండదు. అదియు ప్రమాదమే. మన అస్తిత్వమును ఈశ్వరునిలో లయమొనరించిన ఈ రెండును మిగులవు. శుక్తిలోని నీటి బిందువు ముత్యము— వెలుపలది నీటి బిందువే—

54 లౌకిక విద్యలకంటె, శారీరక శక్తికంటె ఆధ్యాత్మికవిద్య, ఆత్మశక్తి గొప్పవి. ఫర్‌హాద్ అను వాఁడు తాను ప్రేమించిన షీరీన్‌ను పొందుటకై కొండను పగుల గొట్టెను—

55 మహమ్మదు ప్రవర్త తన్ను నమ్మనివారికి నమ్మకము కుదుకుటకై తర్జని చూపఁ జంద్ర బింబము రెండుగాఁజీలెను. మొదటిది మానవ శక్తి— రెండవది ఈశ్వరశక్తి.

56 వివరించని తెలుపఁగూడని విషయమును మౌలానా ఇటులే దాటివేయును.

225 రాయబారి యంత రాజయి [57] పరతత్త్వ
మగ్న మానసుడయి మదిర నాని [58]
రాయబారమును మఱచి తన్ను దా విస్మ
రించె పారవశ్య మెసక మెసఁగ.

226 అబ్ధిఁగూడి ప్రవాహమ్ము సబ్ధియగును
అవనిఁ గలిసి వితతము సస్యముగమారు,
మానవుని తోడి సంబంధ మైసయంత
ప్రాణములు లేని రొట్టె సప్రాణమగును.

227 మైనమయినఁ గజ్జియైనను నగ్నితోఁ
గలిసి తమము వాపి కాంతినిచ్చు;
కజ్జలంబొకింత కనులసోకిన యంత
చూపు నినుమడింప నోపు గాదె !

228 తాను జచ్చి జీవితముగాంచు వాఁడెంత
సుకృతి యౌర! సద్యశుండు వాఁడు;
తాను బ్రతికి జీవితమునకు దూరమై
చచ్చువాఁడు నష్టజాతకుండు.

229 శ్రద్ధతో ఖురాను చదువఁగల్గిన భాగ
వతుల యాత్మతోడఁ బరిచయమగు;
వారు బ్రహ్మమనెడి పదధిలోఁ జేఱలు;
తెలుపు వారి సంగరము ఖురాను.

230 దూరమున నుండి భాగవతులను జూచు
నట్లగును పఠనం బర్థమరయకున్న

---

57 షాహ అను శబ్దముసకు పాలనీలో భటేరనియు పాదుషాయనియు, సర్థములు—
మౌలానా ప్రయోగములో శ్లేష సౌందర్యముస్నది. అది అనువాద ములో లేదు.

58 మదిర అనఁగా పన్నీయతఁగలిగించు భావమనియే గ్రహింపవలెను.

అభ్ర మెటీగిన నాత్మ విహంగ మింత
నిఱుకటపు బంజరమ్మున నిమిడునెట్లు ?

231 పంజరములోని పక్షితా బయట బడెకి
మార్గమును దెచకనియెడ మంచబుద్ధి
భాగవతులగు జ్ఞానులు బంధము క్తి
మార్గమును దెలుపుటకు సమర్థులయ్య !

232 వారిటులు పల్కుచుండు నవ్యాజ కరుణ.
"నమ్మ నమ్మిటు ముక్తి మార్గమ్మునకలదు.
ఏము నీమార్గమునదె తప్పించుకొంటి
మిది యెటకటె వేద మార్గమెయ్యదియులేదు.

233 పంజరమున భిన్నరడపయి వ్రాలిపొమ్మ
నీ గుణ గణ ప్రచారంబు నిలిపివేయ.
ప్రజలొనర్చు పొగడ్తకే బంధనములు
ఇనుప తలుపులు సంకెల లనగ నవియె.

234 అనఘ! ఈ యవనమున నిత్తిహాస మొకటి
వినుము. సంశయ మెల్ల నివృత్తమగును.

వర్తకుడు- వాని చిలుక కు

కలదు పల్కునేర్చిన యొక చిలుక. పంజ
రంబులో బంధితమయి వర్తకుని యింట,

235 ఆ వణిక్పుంగవుండు ప్రయాణమయ్యె
వర్తకము సేయ భారతావనికి నపుడు
దాసదాసీజనంబు నందఱను బిలిచి
తెలిసికొనె వారి వాంఛితమ్ములను బేర్మి.

236 అందరును గోరుకొని రిష్టమైన దాని
జిట్ట చివరికి పెంపుడు చిలుక జేరి.

"భారతావని నుండి యే వస్తువేని.
తేవలయునె నీకోసము, తెలుపు ''మనియె.

237 అనిన శుకమిట్లు వచియించె నతని తోడ,
"అచటి చిలుకల కెఱిఁగింపు మాదరమున
నాదు వర్తమానమును బ్రణామములును,
అయ్య! నా మాటగా వాని నడుగుమిట్లు.

238 పంజరంబులో నొక చిల్క బంధితమయి
కలదు నా యింట దురదృష్ట కారణమున
మమ్ము స్మరియించి ముక్తి మార్గమ్ము, దెలియఁ
దలఁచి మరియు నీరీతిగాఁ బలికెననుము.

239 మీకలానందమగ్నులై మెలఁగుచుండ
నీ విరహరాప మెన్నినాళ్ళింక నాకు ?
మఱచినారొకొ ఆనాటి మాటలెల్ల
తిరిగి అందక మొకటిగా నరల వలదె !''

240 చిలుక సందేశమును గొని, పలుకకాల
సరకులను గొని భరతదేశంబు జేరి
యచట క్రయ విక్రయమ్ము లైనంత నెట్టి
మరలి పోవుచుఁ దన చిల్క మాటఁ దలఁచె.

241 వర్తక ప్రవరుండొక వనమునుండి
యరుగుచుండి యొక్కెడ నొక యవనిరుహము
కొమ్మలనుజేరి యున్న శుకమ్ములఁగని
తెలిపె నెలుగెత్తి తన చిల్క పలుకులెల్ల.

242 చిలుక యొక టాపలుకు విని చెట్టునుండి
ధరణిపైఁబడె గిలగిల దన్నుకొనుచు.
కట్ట యీ చిల్క చచ్చె నిష్కారణముగ
ననుచుఁ జింతిలుచతఁడు ప్రయాణమయ్యె.

243 నిజగృహంబునుజేరి పణిక్పుంగవరుఁడు
చిలుక కటు జరిగిన దంత తెరియఁజేసె.
నంత నా చిలుకయుఁ జచ్చినటులు దనులు
తేలవైచి పంజరములోఁ జూరిపడియెను.

241 చిలుక చచ్చుటఁగని, పడిగలతఁజెంది
వర్తకుఁడు విలపించె నర్భకుఁడువోలె.
"ఎన్నియో గూఢతర్త్వము దెఱుకపరచు
శుకమ్మ! నా వాణి! నను వీడితకట!" యనుచు.

245 కొంతవరకేచ్చి మేచ్చి యొకింత తేరి,
పంజరము నుండి దాని శవమును దీసి
బయటఁబెట్టెను; నా చిల్క రెక్కలు విదిర్చి
ఇటునటుఁగడలి. రివ్వున నెగసి పోయె.

246 మొదము పైకెత్తి చూచు వర్తకునితోడఁ
బలికె మింటికెగయుచున్న చిలుక యిట్లు
"భారతావని చిలుకలు పంచినట్టి
దివ్యసందేశమిదియని తెలియుమయ్య!

247 బంధితుఁడనైతి నా గుణ ప్రపంచనమున,
విడివడితి నన్నిగుణములు విసిచిపెట్టి,
ఇదియె ముక్తిమార్గమ్ము, నీ కెల్లప్రభును
శివమగుత! నేను పోయి వచ్చెదను స్వామి!"

248 చిలుక యుపదేశవాక్యముల్ చిత్తమందు
నాటుకొన వర్తకుఁడు సాధనమునఁజేసి
తన గుణప్రకటనము. స్వాభ్రప్రవృత్తి
నుజ్జగించి మోక్షప్రాప్తి నొందె కడకు.

249 పూవులుప్పైనను దాని దాని మిగులు
త్తావి వికసింపఁజేయు చిత్తంబు నెపుడు.

యూసుపు ధరించు దుస్తుల నొప్పు తావి
క్రాంతి గలిగించె యాఖూబు కన్నులఁగపటు.[59]

250 సఖుఁడ! యూసుపు ముందు నీ చక్రబంధము
దెంత? దానిఁ బ్రదర్శింపనెంతు వేల?
చేతనగునేని యాఖూబు రీతినా స్థిఁ
జెంది విలపింపు మిష్టార్థసిద్ధి కొఱకు.

251 ఐహిక ప్రపృత్తుల మృతినందుమవల
చిలుకవలె విముక్తుఁడవయి చెలఁగఁ గలపు.
ఎఱుఁగఁ జెప్పెద నీ యభీష్ట మింక కొంత
విశదమగుటకునై యిత్రివృత్త మొకటి.

---

59. యాఖూబు (జేకబ్) ఒక పైగంబరు. అతని కొమరుడు యూసుపు (జోసెఫ్) కూడ పైగంబరే. అతని సౌందర్యము లోకాతీతమైనది. తండ్రి యతని నధికముగా ప్రేమించుచుండెను. అది సహింపలేక అతని సవతిసోదరులు కొమరుని అతని నొక పాడు వడిన నూతిలో విడవైచి వన్యమృగములవాతబడి మరణించెనని తండ్రికి తెల్పిరి. తండ్రి పుత్రశోకమున నేడ్చి యేడ్చి అంధుడయ్యెను.

యూసుపును బానిస వర్తకులు నూతినుండి తీసి తమ వెంట గొనిపోయి మిసరు (ఈజిప్టు) బజారులో విక్రయించిరి. అజీజ్-మిసర్ (ఈజిప్టు పాలకుడు) అతనిని కొనెను. ఆ పాలకుని భార్య జులేఖా యూసుపును ప్రేమించెను. ఈశ్వరాయత్త చిత్తుఁడగు నూసుపు ఆమె వ్యామోహము నుండి తన్ను తాను కాపాడు కొనెను.

కొంత కాలమునకు యూసుపునే ఈజిప్టు ప్రజలు తమ పాలకుడుగా ఎన్ను కొనిరి. అతని తండ్రియు సోదరులును కరవు వలన బాధపడి అతని నాశ్రయించిరి. యూసుపు తన దుస్తులను గ్రుడ్డివాఁడగు తండ్రికడకుఁ బంపెను. వానిని తాకుచు ఆ వృద్ధుఁడు, "ఈ దుస్తులలో నా యూసుపు వాసన యున్నది." అనుచు కనుల కద్దుకొనెను. అతనికి దృష్టి కలిగెను. ఇది కథ-

సూఫీల సంప్రదాయమున యాఖూబు సాధకుఁడు — యూసుపు గురువు లేక పరమాత్మ.

ఉమరునాటి చెంగు వాద్యగాని కథ

252 చెంగు[60] వాదనమున సుప్రసిద్ధుఁడైన
గాయకుఁడు మదీనాపురిఁ గలఁడొకండు
అతని పాటకుఁ బులకితంబగును బ్రకృతి
పూలు వికసించు, బుల్బులి మూగవడును.

253 గానమతనిది దావూదు[61] తానమువలె
చేతనాచేతనముల నుఱ్ఱూఁత లూఁచు
గానమతనిది స్రాఫీలు[62] కాహళి వలె
మృతులపై నమృతంబు వర్షించిలేపు.

254 జీవితంబంత సంగీత సేవచేసి
ధనముఁ గీర్తియుఁ బొంది వార్ధక్యమందు
నార్జనములేనిఁ దన్నెవ్వకడుగ కునికి
నాతఁడీశ్వరోపాసకుఁడయ్యెఁ దుదకు.

255 ఒక్కనాఁటి రాత్రంబున నుమరు వినియె,
స్వప్నమగ్నుఁడై యుండి యీశ్వరునివాణి
అదియె వినఁదగినది విశ్వమంతటికిని
అదియె నాదమితరము వాద్యంబె కలఁచ.

256 దానినాలకించును సమస్త ప్రకృతియు
మనుజులననేల చెట్లు చేమలును వినును
రాళ్ళు రప్పలాదిగ ప్రాణరహితమైన
వస్తు సంచయమెల్ల నా వాణి వినును.

---

60. చెంగు ఒక వాద్య విశేషము-

61. దావూదు గానము సుప్రసిద్ధము (ఇహూనె-దావూద్)

62. ఇస్రాఫీలను దేవదూత ఖయామతుమందు కాహళి ఊదును. దాని విని మృతులైనవారందరు జీవితులై లేతురు. (సూరె-ఇస్రాఫీల్)

నబ్వీమసీదులోని దారుస్తంభము కథ

257 శ్రీ మహమ్మదు నబ్వీ[63] మ దులోని
దారు నిర్మితమగు నొక స్తంభమునకు
నానుకొని గూరుచుండి శిష్యాళితోడ
నాత్మ విషయిక ప్రస్తావ మాచరించు.

258 ఒక్క నాఁడతఁడచటఁ గూర్చుండనంత
తద్వియోగము నోర్వక స్తంభ మేడ్చె,
అచటఁగల వారలచ్చెరువంది రతఁడు
దాని నోదార్చి భూస్థాపితంబు చేసె.

259 కను మచేతనంబయినట్టి కట్టుగూడ
వినియె నీశ్వరవాణి తత్ప్రేమఁడగిలి;
బోడితలకు మోకాలికి ముడులుపెట్టు
మూర్ఖుఁడా వాణి వినలేక మోసపోవు.

అబూజహలు కథ

260 గులకరాలను బిడికిటఁగొని ప్రవక్త
నడిగె నజ్ఞాని యగు బూజహలొకనాఁడు,[64]
"జ్ఞానివేని యీశ్వరదూతవేని నాదు
పిడికిటంగల వస్తువు పేరుకొనుము."

261 నాఁ బ్రవక్త, "నేఁజెప్పుదునా ? మరట్లు
గాక ఆ వస్తువయె చెప్పఁగావలయునో ?
చెప్పు." మన నబూజహలు, నా చేతిలోని
వస్తువే చెప్పెనేని ప్రశస్తమనియె."

---

63. నబీ అన ప్రవక్త. అతడు నమాజు చదివిన మసీదు నబ్వీ మసీదు.

64 అబూజహలు లేక బూజహలు అను వాఁడు మహమ్మదు బంధుకోటిలోని వాఁడయ్యును అతని తత్త్వ మెరుగని మూర్ఖుడు.

262 "ఆరురాలు నీ చేఁగలవవి నుతించు
సర్వశ క్తి సంపన్ను నీశ్వరుని వినుము."
అని రసూలానతీయఁగా నా శఠుండు
నిలిచె సంభ్ర మాశ్చర్య సంకలితుఁడగుచు.

263 "ఈశ్వరుండొక్కఁడుదప్ప నితరు లెవరు
నర్చనీయులుగారు; మహమ్మదనఁగ
నీశ్వరుని దూత." యని యెలుగె త్తిపలికె [65]
బూజహలు చేతి రాళ్లు నద్భుతముగాగ.

264 అట్లు బలుకురాల నవల విసరివైచి,
"యీవు మంత్ర కాఁడవిది నిజమ్ము.
తెలిసె." నంచు బూజహలు కుపితుండయి
యచటి నుండి యింటి కరిగె వేగ.

265 వినియె నుమరీశ్వరాజ్ఞ నీ విధముగాను,
"లెమ్ము, నా భక్తుఁ డొకఁడు పురమ్ము బయట
నున్న వాఁడార్తుఁడై వాని నుద్ధరించి
యేడు నూర్ల దీనారమ్ము లిచ్చిరమ్ము."

266 విని యతఁడు నిద్ర మేల్కొని, విస్మితుఁడయి,
ధనముగొని నగరమ్మును దాటి వెడలి
అల శ్మశాన వాటికనంత గలియఁదిరిగి
భక్తుఁడనఁదగువాని నెవ్వానిఁగనక.

267 "ఈశ్వరుని మదికంతగా నెక్కొనట్టి
భక్తుఁడెట్లుండునో వానిఁ బట్టుకొట్టు"
లనుచుఁ దలపోసి, వృద్ధగాయకుఁడు దప్ప
నొరు లెవరు లేమి నెరిగి యబ్బురము చెంది.

---

65 ఇది కల్మా.

268 "వీడొకోభక్తుఁడిది యెంతవింత!" యనుచు
డాయఁజనె నతనింగని గాయకుండు
సంభ్రమంబున లేచి యాస్థలము వీడి
కదల నుంకింప నుమరు మార్గమున నిలిచి.

269 అతని నాపి, కైమోడ్చి, భయంబు వాపి,
భగవదాజ్ఞనుదెల్పి ద్రవ్యం బొసంగె ;
గాయకుండీశ్వరుని యనుగ్రహము నెరిగి
పరవశుండయి చెంగును బాటవైచె.

270 "వాద్యమా ! దెబ్బదేండ్లు యవనిక వోలె
నాకు నతనికి నడుమనున్నావు నీవు ;
నిన్ను చేఁబూని నన్ను మన్నించునట్టి
ఈశ్వరుని విస్మరించితి నిన్నినాళ్ళు."

271 అనుచు విలపించుచుండఁగ నాత్మ తత్త్వ
వేత్తయగు నుమరాతని చిత్తమునకు
శాంతిగూర్చి జ్ఞానోపదేశమ్ముచేసె,
నతఁడు తన్మయుఁడై పరమాత్మఁ గలిసె.

272 ప్రాణమును మిత్రునకు సమర్పణము సేయు
వారు ధన్యులు ; ధనికు లవ్వారిగాగ
ద్రవ్యమును సమర్పింతురు, దానికేమి,
ప్రాణమర్పించు వారె శాశ్వతులు సుమ్ము.

దాతయగు ఖలీఫా కథ

273 కలఁడు పూర్వకాలమున బాగ్దాదులోన
పరమ కరుణాళువగు ఖలీఫా యొకండు
అర్థి జనులు కోరినది లేదనక యిచ్చు
హాతిమును మరపించిన దాతయతఁడు. [66]

66 హాతిముతాయి సుప్రసిద్ధుడగు దాత.

274 అతని రాజ్యమునందొక అరబు గలఁడు
పేదవడియును సంతృప్తి వీడఁడతఁడు.
దాతయగు ఖలీఫా సన్నిధానమునకు
నెన్నఁడును పోఁడు ; యాచింపఁ డెవరినేని.

275 దుర్భరంబగు దారిద్ర్య దుఃఖమునకుఁ
గలఁతవడి యొకనాఁడు తత్కాంత యతని
దాతయగు ఖలీఫా సన్నిధానమునకు
నరుగుమన నాతఁ డిట్లనె నామెతోడ.

276 "కాంచనము మీఁది వ్యామోహ కలన వీని
బ్రదుకు చున్నాఁడ దరిచేసి పగిది నిట్లు ;
పడుచునాళ్లలో లేని యీ భ్రాంతి యేల
ముసలి తనమునఁ గలిగె నోముదిత ! చెపుమ.

277 ప్రకృతి యెంత సంతృప్తితోఁ బగలు రాత్రి
మగ్నమై యుండె నీశ్వరస్మరణ దగిలి
వాని చింతను వీడి ద్రవ్యంబు కొరకుఁ
బరుల నాశ్రయించి సుఖంబు పడయఁగలమె."

278 అతని మాటలు విని భార్య యనియె, ''మీకుఁ
జేతఁగాక యీ దరిబేసి జీవితంబు
గడపు చుంటి రిందేమి సుఖంబు గలదు ?
దినము గడచుచెట్లను చింత యనుదినంబు.''

279 సజ్జనుఁ డతండు భార్య వాక్సరణి కలిగి
"వనిత ! యిది యేమి నోటికి వచ్చినట్లు
ప్రేలుచున్నావు, నా దరిబేసి బ్రదుకు
నింద్యమై కానిపించెనా నీకు నేఁడు ?''

మహమ్మదు ప్రవక్తనుగురించి యితరుల అభిప్రాయము

280 మందమతి బూజహాలు మహమ్మదును గూర్చి
"హాష్మి వంశము చెడ బుట్టె"ననుచు బలికె.
మరి యబూ బకరా మహమ్మదును గూర్చి [67]
"సూర్య చంద్రుల కంటె శ్రేష్ఠుండ"నియెను.

281 ఆయిరువురు తెల్పిన యభిప్రాయములను
విని మహమ్మదు సవ్వియిట్లని వచించె,
"ఇరువురును సత్యమే వచియించినారు ;
పరులు తమరూపు గనెడు దర్పణము నేను."

282 వినుము, దరిచేసిగు నాకు నిల మేల ?
ఈ ప్రపంచ మెందులకు ? నీవేల ? వీని
నన్నిటి వ్యజించి యొచటి కేనడుగు వాడ."
నంచు తెగబారి పయిన నా యలివ జడిసి,

283 "స్వామి ! మీరెటకేని బోవలదు, పలదు.
తప్పు సైరించు డింక నేపనము గోర."
నంచు గాళ్లపై వ్రాలి రోదించుచుండ
సతని హృదయంబు కరగి నీరయ్యె నంత.

284 భర్త భార్యను భరియించు వాడె కాని
అరసి చూడ భార్యాధీను డగును భర్త.
ఎట్టి వారైన స్త్రీలచే గట్టి పడుదు
రనుచు నెలవిచ్చెను ప్రవక్త అందుకొరకె. [68]

285 ఈశ్వర ప్రేమ బంధించె నెల్ల జనుల,
నది రసాయన క్రియ, మానవాళి రాగ. [69]

---

67 మహమ్మదుప్రవక్త హాష్మీ అనునతని వంశమునకు చెందినవాడు, అబూబకరు మొదటి ఖలీఫా—ప్రవక్తకు మాతులుడు.

68 పురుషుడు స్త్రీకిలోబడును-ఖురాను.

69 రసాయనిక క్రియ (స్వర్ణయోగము) వలన రాగి బంగారమగును.

మూస యీశుసహోరాత్రములు భజింపు.
ఫాపవూ సర్వరాత్రాసం బ్రస్తుతించు.

286 ఒక్కరే వారు రంగు లేకున్న యపుడు,
వైరులయిరి రంగునుపొంది వారిరువురు.
ఫాపవూను మూసాయును పోరికనకు.
మూసయే మూసతో వైరమును పహించె

287 అవతరించెను పరమాత్మ యవనిపైద
నెన్నియో తడవలు, దానినెఱుగ లేక
తన్నుఁ బోలిన నరుఁడకా దలఁచి యజ్ఞుఁ
డపకృతి యొనర్పనెంచి కానంతమొందె.[70]

సాలిహా ఒంటె కథ[71]

288 సాలిహా ఒంటె వృత్తాంత మాలకింపు
మది జలము గ్రోలుటకు నది దరిగె నేని
దడమ జంతువులన్నియు జడిసి పారు ;
నదియు దాని పిల్లయుఁ గ్రోలు నా జంతువ్.

289 సాలిహా ఒంటె యున్నంత కాలమచట
తపు పశువులకుఁ గష్టాలు తప్పవనుచు,
ఖలుఁ డొకఁడు దానిఁ జంపెఁ దత్క్షణమున
నీశ్వరుం డాగ్రహింప నూరెల్ల మడిసె.

---

70 ఈ మాట షరీయతు ననుసరించినది కాదు.

71 సాలిహా యనునతఁడు సమూదుల పైవక్త-సమూదులతనిని ప్రవక్తగా నంగీకరించుటకేదేని మహిమ చూపుమనిరి. వారి కోరిక ప్రకారమతఁడొక రాతిని ఒంటెగా జేసెను. అదప్పుడే ఈనెను. దాని పిల్లయును అదియును నీరుద్రాగ వెళ్ళినప్పుడు ఇతర జంతువులు నది నుండి పారిపోవు చుండెడివి. ఒకఁ డాఒంటెను చంపెను. ఈశ్వరుని క్రోధమువలన ఆ జాతి నశించెను.

290 సాలిహా యనఁనాత్మ; యుష్ట్రి మనఁ దనువు;
హంతకుఁడు విషయాస క్తమైన మనసు;
మనసిటులు విజృంభించినఁ దనువు నెడుసు.
కాని ఆత్మకు నష్టంబు గలుగ దెపుడు.

291 భర్తయనఁగ జ్ఞానంబగు; భార్య మనసు;
భార్యమాటలే వినుఁటి భర్త చెడును.
ఈశ్వరుని మాట వినువారికెందుకీంక
శాస్త్ర విధులు నాచార విచారములును? [72]

292 "పడతి! నేనన్నమాటకు బాధపడకు,
అర్థమునకై ఖలీఫనే ఆశ్రయింతుఁ
గాని 'నజరాన' యిడుట కేదేనికలదె
నుడువు" మన నాఁటి యొక నీటి కడవ యిచ్చె.

293 అకట! దజ్లానదీ ప్రవాహంబు కడకు [73]
పుడిసెడు జలంబు బంపె నా మూరురాలు.
ఉప్పునీటి చెలమకడ నుండునట్టి
మత్స్య మెరుగునే స్వర్నదీ మధుర జలము!

294 దానిఁగొని ఖలీఫా సన్నిధానమునకు
నరిగె నతఁ డందఱును దన్ను బరిహసింప;
దాతయగు నాఖలీఫయు దాని నిండ
రూకలను నింపి దయతో బహూకరించె.

295 ఈశ్వరుండు దజ్లానది; ఈజగంబు
నీటికుండ; ఇదంతయు నిండియున్న
నదియెదుట బిందువే; డీని వదలిపెఁ చి
మునిఁగి పొమ్ము సదీజలమ్మున కుమార!

---

72 షరీయతు.

73 బాగ్దాదునగరము నానుకొనిపారునది. అరబ్బుదేశమున నీళ్లు లభించవు కనుక ఆ అరబ్బుస్త్రీ బాగ్దాదులోను నీళ్లు ప్రియమని తలంచెను.

ఛాందసుఁడు-పడవవాఁడు

296 ఓడపై ప్రయాణము చేయుచున్నయట్టి
వెఱ్ఱి ఛాందసుఁ డొకఁడు నావికునితోడఁ
బలికె, "నీకు ఛందశ్శాస్త్ర పరిచయంబు
కలదె తమ్ముఁడ! తెల్పుము కలవిధంబు.

297 పడవ నడపు వాఁడిట్లనె, "స్వామీ! నాకు
శాస్త్ర పరిచయ మేరీతి సాధ్యమగును?"
అంత ఛాందసుఁ "డక్కటా! యింతవఱకు
వ్యర్థమయ్యె నీ బ్రతుక"ని పరిహసించె.

298 ఆ పడవ కొంతకాలమట్లరిగి నంత
నీరు క్రమముగా దానిలోఁ జేరఁ దొడఁగె.
పడవ మునుఁగుట-యింకఁ దప్పదని యెఱిఁగి
నీటిలో దూకి రా ప్రయాణికులు వేగ.

299 పడవవాఁడు ఛాందసునితో, "స్వామీ! మీక
లీదఁ గలరా?" యన నతఁడు "లేద"న యెను.
అంత వాఁడీ "నదీ ప్రవాహంబునందు
మునిఁగి శాస్త్ర చర్చ యొనర్పుఁడ"నుచు నవ్వె.

300 ఛాందసంబెందుకు? ప్రవాహజలమునందు
మగ్నుఁడవుగమ్ము శ్రేష్ఠమౌ మార్గమదియె.
జీవితుఁడు నీటి యడుగునఁ జేరుఁగాని
మృతుఁడు తేలియాడును నీటి మీఁద మీఁద.

301 పూవురాలిననే పిందె పొటమరించు.
నేననెడు భావము నశింప నిజము దెలియు.
జ్ఞాన పరిపూర్ణుఁడౌ దేశిక ప్రవరుని
యడుగులంటి యీ మార్గాన నడుగు పెట్టు-

302 గురుని తోడు లేక కొనసాగదీయాత్ర
దుర్గమంబు దీని త్రోవ మిగుల.
దినము నడచునట్టి తెరవైన నొంటిగా.
నడవఁ గూడదని యనంగ వినవె.

303 ఇదియొ క్రొత్తత్రోవ; ఇట మార్గ దర్శకుం
డయిన గురుఁడులేక యరుగరాదు.
గురుఁడు తోడులేక యరుగు వారెల్లరు
కడకు కూపమందుఁ బడుట నిజము.

304 గురుని నీడవాసి తిరిగిన నిను మాయ
గానిపెట్టు, భ్రాంతి కలుగఁ జేయు
పలువు రీపథంబు పట్టిరి వెనుకట
కడకుఁ ద్రోవఁ దప్పి కాడువడిరి.

305 పథము దప్పినట్టి వారి వృత్తాంతంబు
మిను ఘురాను నెప్పె విశదముగను.
ఈ మనుష్యకోటి నిబ్లీసు[74] బాధించి
నట్టివాక్త లెన్నియైనఁ గలవు.

306 పథము దప్పఁదార్చి బహు యుగాల్ వెనుకకు
నెట్టివైచె జనుల నీచ పరచె;
కనుము వారి యస్తికల నటు గొంపోకు
మెప్పుడు నీఖరంబు నేమరియును.

307 అప్రమత్తుఁడవై చేత నదిమిపట్టి
గాడిదను సరియైన మార్గమున నిలుపు
మెప్పుడైన పట్టు విడిచితేని అదియు
పరుగుపెట్టు పచ్చికవైపు తెరువుదప్పి-

74 ఇబ్లీసు—సైతాను.

308 గమ్యమునకుఁ జేటు గలిగించు నీ పథ
గ్రాస మడసి చూడ; ఖర విధేయు
లెందటెందటో నశింపఁ జేసికొనిరి
సద్గతులను నష్టజాతకులయి-

309 విషయవాంఛలయెడఁ బ్రీతి జూపెదవేని
పథముదప్పి నష్టపడెదవీపు.
గురువు నాశ్రయించి తెరువెరింగినవారు
విషయములను గట్టివై వఁ గలరు.

మహమ్మదుప్రవక్త తన అల్లుడగు అలీకి చేసిన ఉపదేశము

310 అల్లుడైన అలీ[75] తోడ ననియెనిట్లు
జ్ఞాన పరిపూర్ణుఁడగు ప్రవక్త యొకనాఁడు,
"ఆత్మవిదుఁడగు దేశికు నాశ్రయించి
ఆత్మతత్త్వమెఱుంగుమయ్యా! నిరతము.

311 తత్త్వమెఱుఁగుట కధిక సాధన బలయును,
సాధన మనస్సునకుఁ గడు శ్రాంతి గూర్చు,
నట్టి శ్రమ సహించుటకు నాయత్త పడుము.
లేనిచో మనస్సున కీవె లోనగుదువు.

పచ్చబొట్టువాని కథ

312 వినుము. ఖజ్వీ ననెడు పురమున వసించు
వారు పొడిపించుకొందురు పచ్చబొట్లు.
చేతిపై సింగపుంబొమ్మ చెక్కమనుచుఁ
బురుషుఁడొకఁడు చేరెను పచ్చబొట్లవాని.

313 వాఁడు సూదులుగొని పొడువందొడంగె.
బాధనోర్వక యాతఁ "డబ్బా!" యటంచు

---

75 హజ్రత్ అలీ ప్రవక్త అల్లుడు. నాలుగవ ఖలీఫా.

నేమి చిత్రించుచున్నాఁడ వీపుడు నీవు
తెలుపుమన'' వాఁడు, ''తోఁక చిత్రింతున''నియె.

314 ''తోఁక యెందుకు? దానినిఁ దుడిచివైచి
యేదియే సంగమును రచియింపుమ''నియె.
ఏది చిత్రింపఁబోయిన నిట్లె యాతఁ
''డిది వలదిఁకేమి చిత్రింపుమ''నియె.

315 కడకు విసిగి యిట్లనె పచ్చబొడుచువాఁడు,
''కనులువలదు, చెవులువద్దు, కాళ్లువద్దు;
పట్లు సింగపుటూకాఁ మేర్పడునిట్ర ?
చేతఁగానప్పుడీ పని చేయనేల ?''

316 ఏదియో సుఖభోగాల నిత్తుసనుచు
మనసిటులె సూదులై పొడుచును గదయ్య!
ఎంతపటుకిట్ర? సూదుల నీడ్చివైచి
పడయు మాసంద మీసుఖభ్రాంతి పలదు.

317 ఇంద్రియంబులన్నిటి నిగ్రహించుకొఱకు
తనువు గృశియింపఁజేయు సాధన వలయును.
సూదిబెజ్జంబులో నొంటె చొరదుగాన
దారపుప్రగమ్మ్ము దానిలో దూరఁగలవు.

318 ''నోవ[76] తనవారితోఁ బల్కి నీవిధాన,
''నేను నేనుగా మీకు గాన్పింతుగాని
నేననెడి దెట్టిదేది నాలోనలేదు
వేఱువను, దీన నీశ్వరువాఁ డినుఁడు.''

319 అతని మాటలు వినని గర్వితులనెల్ల
ఈశ్వరుం డాగ్రహించి నశింపఁజేసె:

---

76. నోవ(హబ్రత్నూహ్). ఒక ప్రవక్త.

అంతరంబెఱుంగక యెదురాడినట్టి
వృకము జంపిన సింహంబు విధము దోఁప.

వృక జంబుకములు సింహము నాశ్రయించిన కథ

320 వృకము జంబుకమును సర్వవేళలందు
తిండికొఱకు సింహంబుతోఁ దిరుగుచుండు.
దాని భుక్తశేషము దిని, తత్సమీప
వర్తనమ్మున దృప్తజీవనము గడపు.

321 తొడరి సింహము మూఁడు జంతువులుచంపి,
"వీని భుజించుచెల్ల"ని వృకమునడిగె
"పెద్దదగు నెద్దుమీకు; మాయిద్దరమును
చెరియొకటి తిందుమ"ని వచించెను వృకంబు.

322 "భుక్తశేషము తినుటకై పుట్టినట్టి
నీకు సగభాగమీవలెనే" యటంచు
సింహమలిగి తోడేలును ఖిల్చిచంపె.
నక్కయంత నిట్టనియె వినయము దోఁప.

323 "స్వామి! భాగంబువలదు, శేషంబువలదు.
సేవకుఁడ, మీపదంబులు చేరియుందు
కలుగవలయును మీ యనుగ్రహమొకింత.
నిలుతునే మీ యెదుట నేను గలసటంచు."

324 అహము, కామము, క్రోధము నాదిగా గ
ట్టి రంగులు తొలఁగించి యవల హృదయ
ఫలకమును దిద్దుకొంటివా ప్రతిఫలించు
నందునీశుఁడు; దావులేచందు నీకు.

325 వామ భాగంబునఁ వీరవరులనిలిపి
పండితులఁ గవులను గుడిప్రక్క నిలిపి

సముఖమును నిల్పుదురు యోగిసత్తములను
పాదుషాలు, వారద్దాలవంటివారు.

యూసుఫును దర్శించిన మిత్రుని కథ

326 యూసుఫును జూడఁదన్మిత్రుఁ డొక్కఁడరిగె.
కుశలమడిగి తత్సన్నిధిఁ గూరుచుండి
కూప వృత్తాంతమన్నల కుత్సితంబు
గూర్చి సంభాషణముచేసె కొంతతడవు.

327 "హితుఁడ! నాకుపాయనముగా నేవియేని
తెచ్చితివె?" యని యూసుఫు తెలియనడిగె.
"నేమిలేద"నె నతఁడంత నిట్లు పలికె
"రిక్తచేతుల హితుని దర్శింపఁదగునె?

328 శశ్వదుఁడు మనంబటి ప్రాణహితుఁడతండు
నేమి తెచ్చితిననుచుఁ బ్రశ్నించు నిటులె.
అకట! ఇహమున నేపుణ్యమాచరింప
కతని సమ్ముఖమ్మునకెట్లు చరుగఁగలము."

329 అనిన మిత్రుఁడిట్లనియె, "మహాత్మ! నీకు
నర్పణము సేయఁదగు సుపాయనము లేమిఁ
దెచ్చినాఁడ దర్పణ మద్వితీయమైన
నీదు సౌందర్యమిందు బంధించియుంచ."

330 ఈశ్వరుని సమ్ముఖంబున కేగునపుడు
లౌకిక పదార్థనిచయమేలా కుమార!
అతని సౌందర్యముద్రితంబైతనర్చు
దర్పణమువంటి శుద్ధహృదయము వలయు.

అలీ స్వభావశీలము

331 ధర్మకేసరి[77] యగు అలీ తాల్చినట్టి
ఖడ్గరాజమొప్పును 'జుల్ఫఖార'నంగ.

---

77. అలీని "దేవుని సింహము" (అసదుల్లా)అందురు.

అలిగి దానితో మతవిరోధుల శిరాలు
చెండు నాతడు తాటిమ్రుంజెల విధాన.

332 ఆ యలీ యొక్కనాడు భయంకరముగ
రణమొనర్చు విరోధి శిరంబు దునుమ
గత్తియెత్తె వాడతని ముఖముమీద
నుమిసె, నంతనాతడు చంపటుడిగి నిలిచె.

333 అక్కజంపడి వాడిట్లనియె, "స్వామి!
ఏల ననుు సంహరింపనై యెత్తినట్టి
ఖడ్గమును దింపితివి? — నా ముఖంబుమీద
నేమి కానిపించెను సెలవీగదయ్య!

334 పూజ్యుడవు, ధర్మవేత్తవు, ప్రజ్యామూర్తి
వైన నీయెడ నపచార మాచరించు
ఖలుడ; ననుజంప కీకిది కరుణతోడ
విడిచిపుచ్చితివేల? పవిత్రశీల!"

335 అతనితో ధర్మకేసరి యనియె నిట్లు,
"ఓయి! ఈశ్వరాస్తిత్వంబు నొప్పుకొనక
మత విరోధంబు చేయు దుర్మార్గచరుల
దర్పమడఁపనాయుధమును దాల్చినాడ!

336 ధర్మసంస్థాపనార్థము తాల్చినట్టి
ఖడ్గమును వ్యక్తిగత వైరకారణమున
నెవరిపైనెత్త నిది యీశ్వరేచ్ఛగాని
నాకు నేనయి చేయు రణంబుగాదు.

337 అజుడాత్మకృద్దోషోపహతుడు;వాని
మరల చంపుట నా యభిమతమ్ముగాదు
తప్పుచేసి పశ్చాత్తాపత పుడపయి
దేవుని యనుగ్రహంబు పొందినవి నీవు.

338 పరుఁడ వింతవరకు, సుహృద్వరుఁడ విపుడు
ఈశ్వరుని దయ యున్నచో నిట్లెయగును.
పగవహించి మహమ్మదు ప్రాణములను
తీయఁ బోయి యుమరు తదాత్మీయుఁడయ్యె. 78

339 ఇంక నిర్వ్యలమా మన మీవ నేను,
ఎట్లలీ అలీపై కత్తి నెత్తఁ గలఁడు ?
చంపవచ్చిన వాని క్షమింప నేర్తు
వినుము తెల్పెద నొక యితివృత్తమిపుడు.

340 ఒక్కనాఁడు నా సేవకు నొకనిఁ జూచి
పలికెను మహమ్మదు రహస్య ఫణితినిట్లు,
"ఎన్నఁడేని మీ యజమాని మృత్యువునకు
నీవ కారకుఁడవు పరులెవరుగాదు."

341 అతని వాక్కును విని పిదుగడఁచినట్లు
వాఁడు మ్రాన్పడి, యొక కొంతవడికిఁ దెలిసి,
క్ష్మాల్లు గజగజలాడ నా కడకు వచ్చి
విన్నఁదనము దోఁపఁగ నిట్లు విన్నవించె.

342 "జనులు నన్ను స్వామిద్రోహి యనుచు చూడ
నెట్లు బ్రతుకుదు ? ఈ నింద నెట్లు సైతు ?
పొంచియుండి సైతాను నా బుద్ధి నెట్టి
వక్రమార్గమునం బడవైవఁగలదొ !

343 పున్నెముల ప్రోవవైసట్టి నిన్ను జంపి
దుర్భరంబగు నరకాన(దూలనేల ?
కరుణ గలవాఁడవై జుల్ఫకారుతోడ
చంపి స్వర్గలోకమునకుఁ బంపుమయ్య !"

---

78 ఉమరు ఆదిలో మహమ్మదు శత్రువు. అతని సంహరింపనెరిగి అతని శక్తిని గ్రహించి శత్రుత్వము మాని ముఖ్యానుచరుఁడయ్యెను.

344 అతనితో నిట్లు పలికితి, "హితుఁడ ! వినుము,
ఈశ్వరాజ్ఞకుఁ బ్రతిఘటీయింపఁ దరమె ?
నీవు నన్నుజంపెదవేని నీపు గావు,
అతని చేత్రిలోఁ బరికరమగుదు వప్పుడు.

345 వాని కరుణ సంపాదింప వలయుఁ గాని
తప్పుకొని తిరుగుట మన తరముగాదు.
మనుపఁ జంప సామర్థ్యము మనకు లేదు.
వాని యిచ్చకుఁ దలవంచ వలయు మనము."

316 ధర్మకేసరి యాత్మవృత్తాంత మిట్లు
దెలుప విని శత్రు నీరుఁడు తెలివి నొంది
అతని కాళ్ళపైఁ బడి యిట్టులనియె, "స్వామి !
జానమారంబు దెలుపవే కరుణ వెలయ."

Blank Page

$$\frac{77772}{9 \cdot 5 \cdot 14 \cdots \prod p \cdot s \cdot p}$$

Check List

Book Number	GVPOZM198	Date	9-2-21
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CE, xii, 65		
Missing Pages	NO		
Prepared	Mounika	Scanned	Kamala
BOOK SIZE	H 8.5 W 5.5	Pages	81